హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

304309

ఉదయం *

హైదరాబాదు
మంగళవారం
23-12-1975

THE ANDHRA PATRIKA
Regd. H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 258
పుటలు : 6
వెల: 25 పైసలు

R. RAJ KUMAR
సంక్రాంతి పర్వదినమునకు, దీపావళి శుభకార్యములకు లేకరకాల నూతన డిజైన్స్‌లో చుడీస్, టెరికాటన్, సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్ కొరకు దయచేయండి.
ఆర్.రాజకుమారి హోల్‌సేల్ & రిటేల్
టెరిన్.టెరికాటన్.సూటింగ్స్.షర్టింగ్ & సారీస్.డీలర్స్
21-1-778 పటేల్ మార్కెట్, పత్తర్‌గట్టి - హైదరాబాద్-2
Patel Market, HYD. Phone: 43158
Savitha

దైవపూజ ఫలితం
దైవారాధన రహస్యాలు తెలుసుకోకుండా ఒకర్చనూ చొకరు చేసే ఫలపుష్ప ధూపదీప పూజలు జీవితమంతా చేసినా ఫలితం లేకపోగా మానిన రోజున కీడు కలుగుతుంది. ఈకాలంలో దైవాన్ని పొందిన 59 మహనీయులు వారి ప్రియ శిష్యులకు చెప్పిన అనేక దివ్యదైవారాధన రహస్యాలు దైవదర్శన పుస్తకంలో ఉన్నాయి. అవి తెలుసుకొని మీజీవితంధన్యం అవుచూపి భక్తికి తగ్గ ఫలితాలతో మీజీవితం ముక్తి పొందండి.
ధర రూ. 10. తపాలఖర్చులు రూ. 2. అదనం.
దేశసేవ, హైదరాబాదు-2 ఆంధ్రకుటీర్స్ బుక్‌పోస్టు పుస్తకం పంపును.

బెల్లంకొనుగోలుస్థాయిలో పన్ను వసూలుకు త్వరలో చట్టం సవరణ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

మంగళగిరి, డిసెంబరు 22: బెల్లం ఉత్పత్తి చేసే రైతులపై విధించిన అమ్మకం పన్నుస్థానే కొనుగోలు స్థాయిలో పన్ను వసూలు కియడానికి వీలుగా అమ్మకం పన్ను చట్టాన్ని శాసనసభ బడ్జెట్ సమావేశంలో సవరణ తీసుకొని రావలసిన ఆర్థికమంత్రి శ్రీ సిదిలింగారెడ్డి నేటిపాయంకాలము యిక్కడ ప్రకటించారు.

జనవరి 15వ తేదీ లోగా శాసన సభ్యుల లేఖ, అధికారులతో చర్చలు జరిపి ఈ సవరణ స్వరూపాన్ని నిర్ణయించగలమని ఆయన తెలియ జేశారు.

మంగళగిరి సహకార మార్కెటింగ్ సంఘం ఆవరణలో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ బెల్లం చెరకు ఉత్పత్తిదారుల సహకారక సంఘాల సమాఖ్య శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. బెల్లం ఉత్పత్తి చేసే రైతులపై విధిస్తున్న అమ్మకంపన్నును తొలగించి దానిస్థానంలో కొనుగోలుస్థాయిలో పన్ను విధించాలని ప్రజా ప్రతినిధులు, రైతు ప్రతినిధులు చేసిన సూచనను అత్యంత సుముఖతతో పరిశీలిస్తామని ఆయన వాగ్దానం చేశారు. అయితే పన్నువసూలుయంత్రాంగం కూడా పెట్టుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని ఆయన స్పష్టం చేశారు.

రైతులపై కూడా కన్ను వేసి పన్నులు కూడా అవసరమైతే అమ్మకంపన్ను చట్టం సవరణలో పొందుపరుస్తామని ఆయన అన్నారు. రైతులు 1970 నుంచి చెల్లించవలసిన బకాయిల వసూలుపై స్టే యివ్వాలన్న విజ్ఞప్తి గురించి ప్రస్తావించి, అంతిమభంగా ప్రకటన ఎలా చేయగలమని ఆయన అన్నారు.

చెరకు క్రషర్లకు లైసెన్సులు ఆలించడంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయగలమని, మిగులుచెరకును బెల్లం ఆడుకోవడానికి రైతులకు లైసెన్సులుయివ్వవలసిందిగా ఒక చక్కెర మిల్లుకు అప్పుడే ఉత్తర్వు చేశామని, మిగతా మిల్లులకు కూడా దీనిని వర్తింప జేయగలమని ఆయన తెలిపారు.

చక్కెర ఫాక్టరీలను జాతీయం చేసే విషయంలో శాసన సభ చేసిన తీర్మానాన్ని ఏర్పాటు అమలు చేస్తామనేదే సమస్యే అని యిది వెంగళరావు ప్రభుత్వమని, జాతీయీకరణ విషయంలో యీ ప్రభుత్వము చొరుకు పోదని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణాలోను, విజయనగరం, విశాఖపట్నంలోను కొత్తగా చక్కెర కర్మాగారాలను నిర్మించే ప్రయత్నం జరుగుతోందనీ, యువజ్ఞీ సహకార రంగంలోనే వుంటాయనీ ఆయన అన్నారు.

చక్కెర ఫాక్టరీలు రైతులకు న్యాయమైన ధరను యిచ్చేటట్లు చేయడానికి ప్రభుత్వము ఎన్నటికప్పుడు కృషి చేస్తోందన్నారు.



ఇందిరాగాంధి అభినందన సమితి ఉపాధ్యక్షులు శ్రీ కమలాపతి త్రిపాఠి ఈ నెల 20 న ప్రధాని శ్రీమతి గాంధికి 'ది స్పిరిట్ ఆఫ్ ఇండియా' సంపుటాల ప్రతులను బహూకరించినప్పటి చిత్రం. మధ్యన వున్నవారు ఈ సంపుటాల సంపాదకులు శ్రీ బి. ఎన్. పాండె.

మంచులో బ్రద్దలైన విమానం

మిలాన్, (ఇటలీ) డిసెంబరు 22: (టాస్) వర్ల్డ్ ఎయిర్‌లైన్స్ విమానం ఒకటి ఎట్టకైనప్పటికి మేగమంచులో యిరుకుపోయి విమానాశ్రయంలో దిగుటూ 'యూరప్‌నుంచి వస్తున్న మళ్లిపోవటంలో రెండుగా విచ్చిపోయింది. విమానంలో వున్న మొత్తం 122 మంది ప్రమాదం నుంచి బయటపడి బయటపడ్డారు.

ఈ టి. డబ్ల్యు.ఏ. విమానంలోని 113 మంది ప్రయాణికులలో ఎనిమిదిమంది క్రిస్మస్‌కు న్యూయార్క్‌నుంచి ఇటలీ వస్తున్న ఇటలీవారు లేక ఇటలీకి చెందిన అమెరికన్లు అని చెప్పబడుతున్నది.

ఈ బోయింగ్ 707 జట్టువిమానంలో నలుగురు వైమానిక సిబ్బంది వున్నారు.

16 మందికి గాయాలు తగిలినవిమానంలో వున్న ఇద్దరికి ఆస్పత్రిలో చికిత్స చేశారు. వారిలో లోగ్గతిమందినిమాత్రం ఆస్పత్రిలో చేర్చారు. అంతకు వారిలో ఎవరూ ప్రమాదస్థితిలో లేని రెలియబడ్డారు. మిగిలినవారిని పంపేసారు. అంతకు ముందు విమానాశ్రయం వద్ద గల ప్రథమ చికిత్సాకేంద్రానికి తీసుకువెళ్లారు.

తీవ్రంగా గాయపడినది సహచారుకుడు అని మిలాన్ ఆస్పత్రి వైద్యులు చెప్పారు. అయన పేరు తెలియలేదు. తగాయలతో బాధపడు విమాన సేవక, ఆస్థరు మొదటి రకపు ప్రయాణికులు వున్నారు.

ఈ భారీ జెట్ విమానం గడ్డి మొలిచి వున్న భూమిమీదకు దూసుకు పోవటంతో గ్రుడ్డుమాదిరి రెండుగా విచ్చిపోయి టూరిస్టాలు సమీపాన వంపు మీటర్ల దూరంలో ఆగిపోయింది.

ఇళ్ల ప్లానులకు హైదరాబాద్ కార్పొరేషన్ కొత్త పథకం

హైదరాబాదు, డిశంబరు 22: లైసెన్సు లివ్వబడిన సర్వేయర్లు, వాస్తుశిల్పులద్వారా ఇళ్ల ప్లానులను తయారుచేయించే పథకాన్ని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను ప్రవేశపెట్టింది. ఈ పథకంక్రింద నగరంలో కొత్తభవనాల నిర్మాణానికి ప్లానులు తయారు చేసే అధికారం లైసెన్సు లివ్వబడిన సర్వేయర్లు, వాస్తుశిల్పులకు మాత్రమే ఉన్నది.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను పట్టం క్రింద కార్పొరేషను లైసెన్సు ఇవ్వబడిన సర్వేయర్ కాని, వాస్తుశిల్పిని లైసెన్సు ఇవ్వబడిన ఇంజనీరుకాని సంతకం చేసిన ఇంటిప్లానులకు తప్ప మిగతావాటిని తిరస్కరించవచ్చును. కాని ఈ నిబంధనను ఇంతవరకు అమలుపరచలేదు. తత్ఫలితంగా అనేక సందర్భాలలో ప్రజలు తమ ప్లానులను అర్హతలు లేనివారిచేత తయారుచేయించుకుంటున్నారు. ఈ ప్లానులు గృహనిర్మాణానికి సంబంధించిన ఉప చట్టాలకు అనుగుణంగా ఉండటం లేదు. ఇట్టి ప్లానులను తిరస్కరించడం కాని ఆదనపు సమాచారం, సత్రాలు కావాలంటూ త్రిప్పించడం కాని జరుగుతున్నది. దీనివల్ల కొత్త ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వడంలో జాప్యం కలగడమే కాకుండా ప్రజలకు ఎంతో అసౌకర్యాన్ని కలిగిస్తున్నది.

ఇదిగాక హైదరాబాదు నగరాన్ని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం ఒక బృహత్పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం నగరం క్రమ పద్ధతిలో అభివృద్ధి చెందడానికి సాయపడుతుంది. నివాస ప్రాంతం, వాణిజ్యప్రాంతం, వాణిజ్యప్రాంతం వంటి ఆరు ప్రాంతాలు ఏర్పాటు చేయబడ్డాయి. వాటికి సంబంధించిన నిబంధనల ప్రకారం బృహత్పథకం అమలు చేయబడుతుంది. అందువల్ల ఇక ముందు తయారు చేయబడే ఇళ్ల ప్లానులన్నీ ఈ నిబంధనల ప్రకారమే తయారు కావాలి.

అర్హులైనవారు మాత్రమే ఈ ప్లానులు తయారు చేయాలి. కార్పొరేషను ఆమోదించిన, లైసెన్సులున్న వాస్తుశిల్పులు, ఇంజనీర్లు, సర్వేయర్ల జాబితా సిటీ ప్లానర్ వద్ద ఉన్నది.

ఇళ్లు కట్టుకోవాలనుకున్నవారు లైసెన్సు లున్నవారు తయారుచేసే సంతకాలు చేసిన ప్లానులను మాత్రమే సమర్పించాలి. వారి సంతకాలులేని ప్లానులను ఇకముందు కార్పొరేషను ఆమోదించదు.

గుజరాత్ కె.ఎం.ఎల్.పి. లో చీలిక!

అహమ్మదాబాదు, డిసెంబరు 22: గుజరాత్ జిల్లా, తాలూకా పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడంలో జనతా ఫ్రంటు ప్రభుత్వాన్ని బలపరుస్తున్న కిసాన్ మజ్దూర్ లోక్ పక్షంలో చీలిక వస్తున్నట్లు కనిపిస్తోంది.

కె. ఎం. ఎల్. పి. కార్యదర్శులలో ఒకరైన శ్రీ పోపత్ భాయి పటేల్ సరిగా ఏడాది పరుసు కూడాలేని ఈ ప్రాంతీయపక్షాన్ని "రద్దు" చేయడం బాగుంటుందని నిన్న రాజకోట్‌లో చేసిన ఒక ప్రకటనలో కోరారు. జనతాఫ్రంటు తన స్వార్థానికి కె. ఎం. ఎల్. పి. ని వాడుకుంటోందని ఆయన అంటూలో ఆరోపించారు. పంచాయతీ ఎన్నికలలో తన సంఘటన వోడిపోవడానికి ఫ్రంటు ప్రధాన భాగస్వాములైన జనతా కాంగ్రెస్, జనసంఘాలే కారణమని ఆయన అన్నారు.

ప్రముఖ సంగీత దర్శకుడు వసంత్ దేశాయ్ మృతి

బొంబాయి, డిశంబరు 22: సుప్రసిద్ధ సినీ సంగీత దర్శకుడు శ్రీ వసంత్ దేశాయ్ యీ రాత్రి యిక్కడ మరణించారు.

శ్రీ దేశాయ్ వయస్సు 61 సంవత్సరాలు. ఇక్కడి పెద్దర్ రోడులోని తమ నివాస గృహంలో సంభవించిన 'అట్టాక్' ప్రమాదంలో ఆయన చనిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయనను ఒక ఆస్పత్రికి తీసుకు పోయారు. కాని ఆస్పత్రిలో చేర్చటంలోనే శ్రీ దేశాయ్ మరణించారు.

శ్రీ దేశా 65 పైగా హిందీ, మరాటీ చిత్రాలకు సంగీతం సమకూర్చారు.

తనఖాబాంకులకి నర్సారెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 22: రాష్ట్రంలో భూమితనఖా బాంకులు పరోక్ష భూస్వాములకు బుణసౌకర్యం కల్పించడం తగదని రెవెన్యూమంత్రి శ్రీ ప్రొదుటూరు నరసారెడ్డి నేడిక్కడ హెచ్చరించారు.

సహకార భూమితనఖా బాంకుల 14 వ వార్షిక మహాసభను ఉద్దేశించి ప్రారంభిస్తూ, భూమినే తన జీవనాధారంగా నమ్ముకొని, స్వయంగా భూమిని దున్నుకునే రైతులకేగాక పతిపోయం జరగాలిగానీ వ్యవసాయంపేరుతో ఇతరులు దీన్ని తన్నుకుపోతే ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలవల్ల కలిగే ప్రయోజనమేమీవుండదని స్పష్టంచేశారు. నూరు తున్న సామాజిక పరిస్థితులో ప్రభుత్వ ప్రవేశపెడుతున్న నూతనవిధానాలకు అనుగుణంగా, భూమి తనఖాబాంకులు కూడా తమనైజాలను మార్చుకుని, సమాజంలో ప్రాధాన్యంగా పెట్టుకోకుండా ఇస్తున్న బుణాలు సన్నకారు రైతులకే అందాలనే ధ్యేయంతో పనిచేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. బుణాల పంపకానికి సంబంధించిన లక్ష్యాన్ని పరిపూర్తి చేయడమే పెద్దఖర్చుగా పెట్టుకుంటే కేవలం భూస్వాములకే ఈ బాంకులవల్ల లాభపడి, ప్రభుత్వ విధానం అమలుచేయడంలో 'దారికిన అవకాశాల్ని మనం జారవిడుచుకున్నవారం కాగలం' అని హెచ్చరించారు.

ఈ సభకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమి తనఖా బాంకు అధ్యక్షుడు శ్రీ బి. రత్న సభాపతి అధ్యక్షత వహించారు.

భూమి తనఖాబాంకులు ఎంతసేపటికీ వ్యవసాయభూములు అభివృద్ధిపైనగానీ, అనుబంధపరిశ్రమలస్థాపనపైనే ఉల్లాసం చూపడంలేదని శ్రీ నరసారెడ్డి విచారం వెలిబుచ్చారు. భూస్వాములు వ్యవసాయ పరికరాలు ఏవిధంగానయినా సమకూర్చుకోగలరు గానీ చిన్నరైతుల విషయంలోనే ఇబ్బంది ఏర్పడుతున్నదని పేర్కొంటూ భవనాల నిర్మాణాన్ని బాంకులు కొంత తగ్గించి ఇటువంటి కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన కోరారు.

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ప్రతిపాదించిన 20 సూత్రాల కార్యక్రమాన్ని శీఘ్రతరంగా అమలు జరపవలసిన ఆవశ్యకతను ఆయన మహాసభ ప్రతినిధుల దృష్టికి తెస్తూ, 'మనం చర్చలు, ఆలోచనలు, తప్పనిసరిగా కార్యాచరణ చేయకుండా బుణాల పంపిణీమాత్రం త్వరితంగా నిరాటంకంగా జరిగేట్లు చూడాలి' అని కోరారు.

వ్యవసాయ బుణాలు సరాసరి వ్యక్తులకివ్వడంతోబాటుగా రైతులు సహకార సంఘాలుగా ఏర్పడి చోట్ల, ఆ సంఘాలద్వారాకూడా ఇచ్చే విషయాన్ని భూమి తనఖా బాంకులు పరిశీలించాలని మంత్రి సూచించారు. బుణాల బకాయిపోలే రైతుల భూములను స్వాధీనం చేసుకుని, వాటిని అమ్మి ఈ బాంకుల బకాయిలు తీరుస్తూ సహాయపడడానికి భూమి కొనగలిగే కార్పొరేషన్ పెట్టాలన్న సూచన ఎంతవరకు ఆచరణయోగ్యమో ప్రభుత్వం పరిశీలించవలసి వుంటుందన్నారు.

రాష్ట్ర సహకార సంఘం కమిషనరు శ్రీ టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రతి రైతూ బుణంకోసం దరఖాస్తు పెట్టుకున్న నాటినుంచి భూమి తనఖా బాంకు సభ్యుడయ్యేటట్లుగా ఒక ఆర్డినెన్సు తేవాలని ప్రభుత్వం యోచిస్తున్నదని చెప్పారు. ప్రతి రైతూ ఈ బాంకులో సభ్యుడవుతుంది. ఈ బాంకులకు విస్తృత ప్రాతిపదిక ఏర్పడితే తప్ప వాటి కార్యక్రమాలవల్ల ఆశించినంత ప్రయోజనం కలగదని ఆయన అభిప్రాయపడ్డారు. మిగులు భూములు పొందేవారంతా సహకార సంఘాలుగా ఏర్పడితే ఆ భూములు అభివృద్ధి సులభసాధ్యమవుతుందని ఆయన సూచించారు.

శ్రీ రత్నసభాపతి

శ్రీ రత్నసభాపతి తమ ప్రసంగంలో వ్యవసాయ బుణాల వసూలు విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతి చాలా కాలహరణంతో కూడివున్నదని, అందువల్ల తనఖాపెట్టిన భూములు స్వాధీనంచేసుకొని భూములురేపేవారికి అప్పగించే కార్యక్రమానికి ఒక కార్పొరేషన్ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అప్పు కోసం రైతుకి ఆర్థికపైగల హక్కును నిరూపించేందుకు రెవెన్యూ లెక్కలనుంచి వివరాలు, ఎన్‌కంబెన్సు సర్టిఫికెట్లు అందటంలో జాప్యం జరగరాదనీ, సర్వేసెటిల్మెంటు త్వరగా జరిపించాలనీ ఆయన అర్థించారు. భూమితనఖా బాంకుల పాలకవర్గాల సదస్సుకాలం మూడు నుంచి 5 సంవత్సరాలకు పెంచాలనీ, రెండు సార్లు మించి సదస్సులో వుండరాదన్న నిషేధం తొలగించాలనీ, బాంకుల ప్రధాన నిర్వహణాధికారుల కేడరు పునర్విభజించాలనీ, పంపుసెట్లు జప్తుకుకూడా అవకాశం కల్పించాలనీ, ఈ బాంకుల ఉద్యోగులకు విక్రయాధికారాలుగా వ్యవహరించే అధికారం ఇవ్వాలనీ ఆయన సూచించారు. బాంకుల అభివృద్ధికోసం మంజూరు చేసిన అప్పుల్లో మిగిలిన వాయిదాలను రైతుల తీసుకొనకపోతే మొదట ఇచ్చిన మొత్తాలను తిరిగి వసూలు చేసుకొనగలమని ఆయన రైతులకు హెచ్చరించారు. బాంకులకూ మధ్య దూరం తగ్గించాలన్న విజ్ఞప్తిని ఆమోదించడం సాధ్యంకాదని ఆయన తెలిపారు. 1975–76 వ సంవత్సరానికి అప్పుల బట్వాడా కేటాయింపును రు. 24 కోట్లకు పెంచామన్నారు.

కొత్తేరు సరస్సు ప్రాంతంలో మత్స్య పారిశ్రామికులకై రు. 163 లక్షలతో తయారయిందనీ, దీన్నిక్రింద కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాల్లో 68 కొలనుల నిర్మాణం జరగుతుందనీ చెప్పారు. అనంతపురం, చిత్తూరుజిల్లాల్లో పట్టుపరిశ్రమకై రు. 65 లక్షలతో రెండు పథకాలు సిద్ధమయినాయి. రాష్ట్రానికి కేటాయింపబడిన 933 ట్రాక్టర్ల కొనుగోలుకోసం బుణాల బట్వాడా 1976 జూన్ నాటికి పూర్తవుతుందన్నారు.

ప్రారంభంలో గత ఏడాది బుణాల బట్వాడా, వసూళ్లు మొదలయిన విషయాల్లో బాగా పనిచేసిన పెట్లి, పెనుగొండ, గురజాల బాంకులకు బహుమతులు, మరికొన్ని బాంకుల సిబ్బందికి బోనసును వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం పంచిపెట్టారు.

ఆస్ట్రియాప్రభుత్వంతో దౌర్జన్యవాదులఒప్పందం

వియన్నా, డిసెంబరు 22: ఇక్కడి వోపెక్ కేంద్రకార్యాలయం మీద గెరిల్లాలు జరిపిన దవుర్జన్యకాండ సమస్య పరిష్కారం లభించినదని ఆస్ట్రియా ఛాన్సలర్ శ్రీ బ్రూనో క్రెయిస్కీ వెల్లడించారు.

శ్రీ క్రెయిస్కీ తమ ప్రకటనని రాత్రి 1.20 కి చేశారు.

1972 లో మ్యూనిక్‌లో జరిగిన ఒలింపిక్స్ సందర్భంలో దవుర్జన్యవాదులు జరిపిన ముట్టడి అనంతరం వియన్నాలో జరిగిన గెరిల్లాల దాడే నిశేషమయినదని భావించబడుతోంది. ఈ దాడి ఫలితంగా ఏర్పడిన సమస్య విషయమయి ఒప్పందం కుదిరినట్లు ఆస్ట్రియా ఛాన్సలర్ శ్రీ బ్రూనో క్రెయిస్కీ ఒక ప్రకటన చేశారు.

అయిదుగురు దవుర్జన్యవాదులు డెబ్బయి మందిని నిర్బంధించారు. ఇది ఆదివారం ఉదయం వోపెక్‌దేశాల కేంద్ర కార్యాలయంలో జరిగింది. వీరికి ఒక ఆస్ట్రియా యాకి చెందిన బందీలనీ, కొందరు ఇతర ఎయిర్‌లయిన్స్ విమానంలో దేశం వదిలి విదేశాల బందీలనీ తాము బయలుదేరటానికి పోవటానికి అనుమతి ఇవ్వబడుతుందని ఆయన అన్నారు.

దవుర్జన్యవాదులు, బందీలు ఒక బస్సులో విమానాశ్రయం వెడతారుట. ఉదయం 8 గంటలకి వారి విమానం బయలుదేరుతుంది.

గెరిల్లాలతోబాటు 11 మంది 'వోపెక్' మంత్రులు ఉన్నారని శ్రీ క్రెయిస్కీ చెప్పారు.

విమానం ప్రస్తుతం పేరు చెప్పబడని ఒక దేశం చేరుకొనగానే మంత్రులు విడుదల అవుతారుట. అయితే వారు వెళ్లేది ఆల్జీరియా అని భావించబడుతోంది. నీరందరితో బాటు గాయపడిన ఒక దవుర్జన్యవాది కూడా ప్రయాణం చేస్తాడుట.

ఇస్రాయిల్‌తో అరబ్బుల సహకారానికి వ్యతిరేకంగా తాము ఈ చర్య తీసుకున్నట్లు దవుర్జన్యవాదులు వెల్లడించారు. ఆస్ట్రియాకి చెందిన బందీలనీ, కొందరు ఇతర విదేశాల బందీలనీ తాము బయలుదేరటానికి ముందు వదిలివేస్తామని కూడా వారుచెప్పారు.

దవుర్జన్యవాదులు, బందీలు ఒక బస్సులో విమానాశ్రయం వెడతారుట. ఉదయం 8 గంటలకి వారి విమానం బయలుదేరుతుంది.

గెరిల్లాలతోబాటు 11 మంది 'వోపెక్' చమురుశాఖ మంత్రులు ఉన్నారని శ్రీ క్రెయిస్కీ చెప్పారు.

విమానం ప్రస్తుతం పేరు చెప్పబడని ఒక దేశం చేరుకొనగానే మంత్రులు విడుదల అవుతారుట. అయితే వారు వెళ్లేది ఆల్జీరియా అని భావించబడుతోంది. నీరందరితో బాటు గాయపడిన ఒక దవుర్జన్యవాది కూడా ప్రయాణం చేస్తాడుట.

ఇస్రాయిల్‌తో అరబ్బుల సహకారానికి వ్యతిరేకంగా తాము ఈ చర్య తీసుకున్నట్లు దవుర్జన్యవాదులు వెల్లడించారు. ఆస్ట్రియాకి చెందిన బందీలనీ, కొందరు ఇతర విదేశాల బందీలనీ తాము బయలుదేరటానికి అనుమతి ఇవ్వబడుతుందని ఆయన అన్న

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

ప్రకటన

22 భాషలలో ఆంధ్రప్రదేశ్ అంతటా గత మూడేళ్లుగా నడ్డుసు (ఇలుసేట్ తమిళం) కంటే మార్పులు, తెలుగులో తెలుపు—నలుపు చిత్ర నిర్మాణములకై, కనీసపు రూ. 5,000 నెట్టుబడులతో మా బాగస్వాములుగా పాల్గొనుటకు కోరబడినది.

ఘటనేశ్ సేవింగ్స్ & ఎంటర్‌ప్రైజెస్ (రజి) రి. ఆఫీసు: ఘటనేశ్—501301.

వేలము ప్రకటన

బవర్‌లాల్ దయాచంద్‌గోడ, పాన్ బ్రోకర్ నం. 335 పెద్దపీర్జాబజారీధి, తిరుమల ఖైదెస్సెనెం.36 CGR/72—73. పీరివద్ద కుదువవుంచిన నగలు వాయిదాపోయినప్పటికిన్ని వాపసు తీసుకొనిపోని కుదువ నగలను తిరుమల బలిజవీధి నెం.332 నుద్దెపైన 24.12.75 తేదీ సా. 2గం.నుండి బహిరంగంగా వేలం వేయబడును. నటకల శ్రీరాములు శెట్టి, ప్రభుత్వము అనుమతించిన యేలంధారు. నెం12.6.144,బజారువీధి, చిత్తూరు ఏ.పి.

ఫోన్ నెం: 74591.

రాజ్ ట్రేడింగ్ కం॥

వైన్ మర్చంట్సు

రాజగోపాలాచారి వీధి. గవర్నర్‌పేట, విజయవాడ.

ఈ శీతాకాలానికి సంచలనం కలిగించే మా బహుమతిగా మీరందరు ఒక గ్యాస్ టంబ్లర్ ఉచితం! ఉచితం!

ప్రతి బోని స్కాట్ బాటిల్‌తో (170 ఎం.ఎల్.) తప్పకుండా పొందండి. నేడే త్వరపడండి.

బోని స్కాట్ విస్కీ

మీరు పొందండి.

... ఇది యెంతో ఉత్సాహాన్నిచ్చే నిండుదనం గల విస్కీ ....

స్టాకు అయిపోయేంత వరకు సర్కారాంధ్రకు మాత్రమే

ఈ బహుమతి యివ్వబడును.

IZRA

గద్వాల వర్షబాధితులకు ప్రభుత్వ సహాయానికై విజ్ఞప్తి

గద్వాల, డిసెంబరు 22 : ఈ నెల 19వ తేదీ అర్ధరాత్రి వరకు గద్వాలలోనూ, పరిసరాలలోనూ కురిసిన భారీ వర్షం వల్ల ఉరుములు వారితో కూడి సోలుసిన్ వర్షాలు కురిసి, చెరువులు నిండి, వరదలు వచ్చి, ఇళ్లు కూలి, పంటలు నష్టపోయి, ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయినారు. ఇళ్లు కూలి, పశువులు మరణించ

గుంటూరు ఇన్‌కంటాక్సు అధికారుల దాడులు: 250 కేసుల పట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిశంబరు 21: గుంటూరులోని ఆదాయం పన్ను అధికారులు 2500 ఆవరణలు సోదా చేశారని, 250 కేసులు నమోదుచేశారని అధికారరీత్యా ఇక్కడపేర్కొన్నారు. ఈ దాడులవల్ల లెక్కలలో చూపనిరు. 45 లక్షం సంపద బయట పడింది. ఈ సంపద ఇళ్లు, భూములు రూపంలో ఉంది. ఆరులక్షల రూపాయలకుపైగా ప్రోనోటులరూపంలోను, రెండున్నర లక్షల రూపాయలు ఫిక్సెడ్ డిపాజిట్లు రూపంలోను, రు. 777 వేలు నగదురూపంలో కూడాఉంది.

పట్టణంలో యిటీవల అధికారులు తలపెట్టి తలంపుగా జరిపిన దాడులలో ఇద్దరువ్యక్తుల వద్ద వ్యాపారం బయటపడింది. ఒకరిది లక్ష రూపాయల మేరకు ఉంది. వీరు లోగడ ఇన్‌కంటాక్సు కట్టేవారుగా లేరు.

రాష్ట్ర మాస్టర్ ప్రింటర్స్ మహాసభలు విజయవాడలో ప్రారంభం

విజయవాడ, డిశంబరు 21: ఆంధ్రప్రదేశ్ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ 3వ మహాసభ కార్యక్రమం నేటి ఉదయం ఇక్కడ రైస్ మిల్లర్సు అసోసియేషన్ భవనంలో ప్రారంభమయింది. ఉదయం 9 గంటలకు మహాసభ విషయ నిర్ణయక సంఘం సమావేశం జరిగింది.

సమావేశానికి అసోసియేషను అధ్యక్షుడు శ్రీ ఎ. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభికులకు, మహాసభ ప్రతినిధులకు స్వాగతం పలికారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ నివేదిక సమర్పించారు. సభా వేదికపై అఖిల భారత మాస్టర్ ప్రింటర్స్ సమ్యాక్య మాజీ అధ్యక్షులు శ్రీ ఆర్. వెంకటేశ్వరన్, ఫెడరేషన్ శ్రీ వి. సేతురామన్, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎ. ఎన్. మణియన్ ఆసీనులైనారు.

మహాసభలకు 500 మందికి పైగా రాష్ట్రం నలుమూలలనుండి ప్రతినిధులు హాజరవుతున్నారు.

వృధానీటి ఖర్చు నివారణకు ప్రత్యేక సంస్థ అవసరమని శ్రీ భగత్

బొంబాయి, డిశంబరు 22: మన దేశంలో పెరుగుతున్న నీరు వృధా అవుతోంది. దీని నివారణకు జాతీయస్థాయిలోను, రాష్ట్రాలస్థాయిలో కూడా ప్రత్యేక సంస్థను రూపొందించడం బాగుంటుందని కేంద్రగృహనిర్మాణశాఖమంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ ఒక సూచన చేశారు.

అఖిలభారత చీఫ్ ఇంజనీర్లు సీనియర్ హెల్తు ఇంజనీర్ల పునశ్చరణ తరగతులను ప్రారంభిస్తూ, 'దేశంలో నీరు నూటికి 15 నుంచి 25శాతం వృధాఅవుతోంది. కనుక ప్రజలను ఈ విషయమై హెచ్చరించి, వారి తోడ్పాటుతో దీనిని అరికట్టాలి. ముఖ్యంగా పట్టణవాసులు ఎక్కువగా నీరు వృధా చేస్తూ ఉంటారు. అక్కడ ఈ పని జరగాలి అన్నారాయన. ఈ పునశ్చరణ తరగతులు అరువోజులు జరుగుతాయి.

జలకాలుష్యాన్ని గురించి ప్రస్తావించి, ఈ సమస్యను ఇందుకోసం ఏర్పాటైన రాష్ట్ర సంస్థలు గట్టిగా ఎదుర్కొని పరిష్కరించాలని ఆయన అన్నారు. లేకపోతే ఇది మరింత జటిలం కాగలదన్నారు.

ప్రదేశ్ ఆర్థికమండలి సమావేశం

హైదరాబాదు, డిసెంబర్ 22: ప్రదేశ్ ఆర్థికమండలి సమావేశం యిటీవల గాంధీభవనంలో జరిగింది. మండలి అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి హాజరైన సభ్యులలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ, పి. సి. సి. కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి, చేనేత వ్యవహారాల మంత్రి శ్రీ కె. వి. శేషయ్య వున్నారు.

"లక్షలాది జనాభాకు దుస్తులు, ప్రత్తి, జవుళి విధానంపై సమగ్రవైఖరి' అనే అంశంపై ఫిబ్రవరిలో జాతీయ సదస్సు నిర్వహించాలనియీ సమావేశంనిర్ణయించింది.

గవర్నరు శ్రీ వోబులరెడ్డి హైదరాబాదు జాబ్లీహిల్సులో కేంద్ర ఆటవీ సలహా సంఘం 15వ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కేంద్ర వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ ఎ. పి. సింధే. రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ, అధ్యక్షులు వేదికపై కనిపిస్తున్నారు. (పటంలో మరిన్ని వివరాలు)

గుంటూరు పి. జి. కేంద్రం గ్రంథాలయం అభివృద్ధికి రు 1.5 లక్ష: సిండికేట్ మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిశంబరు 21: ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ విన్న నంబూరు వద్ద పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్ర ఆవరణలో సమావేశమయింది. అక్కడ జరుగుతున్న భవన నిర్మాణం కార్యక్రమం పురోగతిపట్ల సిండికేట్ సంతృప్తిని వ్యక్తం చేసింది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు సమావేశానికి అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి, 12 మంది సభ్యులు హాజరయినారు. పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రంలో మంచినీటి సౌకర్యాల కోసం సిండికేట్ 25 వేల రూపాయలను మంజూరు చేసింది. పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం గ్రంథాలయాన్ని అభివృద్ధిపరచడానికి రు. 1,50,000 లను సిండికేట్ మంజూరు చేసింది. సమావేశం విశేషాలను శ్రీ అప్పారావు పత్రికా విలేఖరులకు తెలియజేస్తూ, ఆంధ్ర విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడానికి వాళ్లేరు రానవసరంలేదని, విశ్వవిద్యాలయ ప్రాంతంలో ఏ కేంద్రంలోనయినా వారు పరీక్షకు కూర్చోవచ్చునని చెప్పారు.

నర్సాపురం స్త్రీల కళాశాలలో మెట్రిక్ పరీక్షలు నిర్వహించడానికి సిండికేట్ అనుమతి యిచ్చిందని ఆయన చెప్పారు.

శ్రీమతి గాంధీ ప్రధాన మంత్రిత్వ దశాబ్ది ఉత్సవాలు

హైదరాబాద్, డిసెంబర్ 22: శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రిత్వం చేపట్టి 76 జనవరి 23 కి ఒక దశాబ్దం పూర్తి అవుతున్న సందర్భంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రిత్వ దశాబ్ది ఉత్సవాలు జరపటానికి ఇందిరాదర్శిని గ్రంథాలయ సాంస్కృతిక కేంద్రం నిర్ణయించింది.

ప్రధాని ప్రత్యేకదూత శ్రీ మహమ్మద్ యూనస్ ప్రారంభోత్సవం జరిపే ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంలో ఏర్పాటైన అఖిల భారత ముషాయిరాకు సభ్యార్థ హిందీ సినీనటుడు శ్రీ దిలీప్‌కుమార్ అధ్యక్షత వహిస్తారు.

క్రీడారంగం:

డేవిస్‌కప్ టెన్నిస్‌లో చిరదీప్ ముఖర్జీ విజయం

మనిలా, డిశంబర్ 22: తూర్పుమండలం డేవిస్‌కప్ టెన్నిస్ క్వార్టర్ ఫైనల్స్ పోటీలో నిన్న భారత ఆటగాడు చిరదీప్ ముఖర్జీ ఫిలిప్పీన్స్‌కు చెందిన ఐ. ఇ. క్రజపై 3—6, 6—4, 6—3, 3—6, 6—4 స్కోర్‌తో విజయం సాధించాడు. ఈ పోటీలో భారత్ 2—0 ఆధిక్యతతో వున్నది. సెమి ఫైనల్స్‌లో భారత్, న్యూజిలాండ్‌తో ఆడుతుంది.

మెట్రిక్ పరీక్షలు

మెట్రిక్, పి. యు. సి. వోరియంటల్ పరీక్షలు మార్చి 15 నుంచి మూడో సంవత్సరం, బి. ఏ., బి. కామ్. బి. ఎస్‌సి. పరీక్షలు ఏప్రిల్ 5 నుంచి జరపాలని కూడా సిండికేట్ నిశ్చయించిందని ఆయన చెప్పారు.

భార్యర్డ్ ఎక్కౌంటెంట్ శ్రీ వేణుగోపాల్ మృతి

విజయవాడ, డిసెంబర్ 21: హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ పి. వేణుగోపాల్ డిసెంబర్ 19 రాత్రి హైదరాబాద్‌లో ఆకస్మికంగా మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు, కుమారులు ఒక కుమార్తె వున్నారు శ్రీ వేణుగోపాల్ మృతికి ఛార్టర్డ్ అకౌంటెంట్స్ సంస్థ విజయవాడ శాఖ కార్యనిర్వాహకవర్గం తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది.

నౌకాదళానికి కొత్తరకం విమానాలు: చోదితాస్త్రాలు

విశాఖపట్నం, డిశంబరు 22: డిశంబరు ప్రారంభంలో భారత నౌకాబలం, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రస్తుత యుద్ధ నౌకకు చోదితాస్త్రాలను అమర్చి వాటిని విజయవంగా ప్రయోగించింది.

నౌకా సిబ్బంది అధిపతి అడ్మిరల్ ఎస్.ఎన్. కోహ్లీ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆధునిక యుద్ధాలలో ఉపయోగించే అత్యంతాధునిక పరికరాలను వాడటంలో, అమర్చడంలో ఇది నౌకాబలం యొక్క సామర్థ్యాన్ని విరూపిస్తుందని తెలియజేశారు.

నౌకాబలం పొరుగుదేశాలతో సమానంగా ఉండటానికి జలాంతర్గాములను ధ్వంసం చేసే అత్యాధునికమైన దీర్ఘశ్రేణి బోదితాస్త్రాలను సంపాదిస్తుందని ఆయన చెప్పారు. విమాన వాహక నౌక ఐ. ఎన్. ఎస్. విక్రాంత్‌లో సీహాక్ విమానాల స్థానంలో అన్నివిధాలుగా యుద్ధం చేయడానికి వీలైన కొత్తరకం విమానాలను పెట్టడం జరుగుతుందని, వీటిని తేలిక షరతులపై మిత్ర రాజ్యాల నుండి సంపాదించగలమని ఆయన తెల్పారు.

తూ. గో. జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం వాయిదా

కాకినాడ, డిశంబర్ 22: ఈ రోజు ఇక్కడ జరుగవలసిన తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం శ్రీ రేపాల్ల తిరుపతిరావు మృతివలన 25 వతేదీకి వాయిదావేశారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, సహకారశాఖ మంత్రి శ్రీ బి. సుబ్బారావు ఈ సమావేశానికి హాజరవుతారు.

దుమ్మూరు ఇరిగేషన్ హఠాత్తుగా గవర్నర్ సందర్శన

నెల్లూరు, డిశంబరు 21: గవర్నరు శ్రీ వోబులరెడ్డి అకస్మాత్తుగా 19వ తేదీన దారిపొడవునా నెల్లూరు జిల్లా దుమ్మూరు ఇందిరా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పని ఎలా జరుగుతున్నదీ తనిఖీ చేశారు. ఈ పథకం చూచుటకు 10 అడుగుల ఎత్తు ఉన్న దానిని నిచ్చెనలతో ఎక్కి పనిని పరిశీలించారు. ఈ పథకం దుమ్మూరు హరిజనులకు గాను ప్రభుత్వం ఉచితగ్రాంటు రు. 80 వేలకు సమకూర్చినది. ఈ పని పట్ల గవర్నరు సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్రామానికి సువర్ణముఖినది ఒడ్డు. పొల్లుగడ్డ పథకాన్ని కూడా అమలు జరిగేటట్లు చూస్తామని గవర్నరు చెప్పారు.

గవర్నరు వెంట జిల్లా కలెక్టరు శ్రీ అర్జున రావు, డి. ఆర్. ఒ. శ్రీ ఆర్. రామచంద్ర, జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ భాస్కరరావు డి. పి. ఆర్. ఒ. శ్రీ పెంచలయ్య ప్రభృతులు ఉన్నారు. (స్వ. వి.)

80కిలోల గంజాయి పట్టివేత: ముగ్గురి అరెస్టు

రాజమండ్రి, డిసెంబరు 22: మూడు గోనెసంచులలోను, అయిదు ట్రంకు పెట్టెలలో 80 కిలోల గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని ఎక్సైజు అధికారులు కోరుకొండ రోడ్డుపై మధురపూడి జంక్షన్ వద్ద పట్టుకున్నారు. రెండెడ్లబండి తోలే వ్యక్తి కూడా అరెస్టుఅయినవారిలో ఉన్నారు. కేసు దర్యాప్తు సాగుతున్నది.

రాజమండ్రి ఎక్సైజు సి. ఐ. మహ్మద్ ఘౌస్‌ఖాన్ ఎస్. ఐ. లు జి. గోపాలం, ఎం. రామమోహన్‌లు తమ సిబ్బంది మహ్మద్ అబ్దుల్లా టి. రామారావులతో కలసి ఈ దాడి జరిపి పట్టుకున్నారు. (స్వ. వి.)

ఆర్థిక కార్యక్రమ ప్రచారానికి పాదయాత్ర

ముదిరాజ్ పత్రిక సంపాదక మండలి

హైదరాబాదు, డిసెంబర్ 22: శాసన సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ముదిరాజు మహాసభ అధ్యక్షుడు శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఇటీవల జరిగిన ఒక సమావేశంలో, ముదిరాజు పత్రిక సంపాదకమండలికి యీ క్రింది వారు ఎన్నికైనారు:

సంపాదకుడు—శ్రీ కావేటి సూర్య ప్రకాశ్ ముదిరాజు, సంపాదక మండలి సభ్యులు—శ్రీయుతులు ఎం. కేశవరావ్ ముదిరాజు, జె. పురుషోత్తం ముదిరాజు, కుమారి సోమ విద్యుల్లతా ముదిరాజు, జి. మల్లయ్య ముదిరాజు, కోశాధికారి: శ్రీ బి. రామచంద్రషెల్లీ ముదిరాజు.

ముదిరాజు పత్రిక వార్షికోత్సవం 76 జనవరిలో జరపాలని యీ సమావేశం తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ

హైదరాబాదు, డిసెంబర్ 22: రాజధానిలో రంగస్థల నిర్మాణానికి సహాయార్థం 76 జనవరి 26న నిజామ్ కళాశాల మైదానంలో సినీ నటీమణుల విభావరి ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నిర్ణయించింది.

ఈ కార్యక్రమంలో పాల్గొనే వారిలో జమున, మంజుల, చంద్రకళ, శారద, లత, కాంచన, ప్రభ, రాజసులోచన, రమాప్రభ, లక్ష్మీప్రభ, విజయలలిత, ఎస్. వరలక్ష్మి, జయంతి, జయసుధ, సూర్యకాంతం, రోజారమణి, నిర్మల, జి. నిర్మల, ప్రమీల, కళ్యాణి, ప్రసన్నరాణి, రాధాకుమారి, చాయాదేవి, జేబీ దాలీ వుంటారని అకాడమీ నాటకస్థాయి సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి జమునారమణరావు ప్రకటించారు.

యోర్కర్, డిశంబరు 22: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన ఆర్థిక కార్యక్రమానికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టేందుకు యోర్కర్ జిల్లాలో శ్రీ సదాశివరావు ఢాకరే పాదయాత్ర ప్రారంభించారు. ఈయన పార్లమెంటుసభ్యుడు. ఈ యాత్రకు దళపతిగా ఆయన జరుపుతారు.

మొదటిదశయాత్ర ఇక్కడికి 150 కిలోమీటర్ల దూరానగల ఉమర్‌కేడ్‌లో ప్రారంభమైంది. అయిదురోజులపాటు ఉమర్‌కేడ్, పుసాగోన్, ది గ్రాషిన్ పంచాయతీ సమితులలో ఇది సాగుతుంది. సాల్‌నార్‌లో జరిగే సమ్మేళన అనంతరం మరో 11 పంచాయతీసమితులలో ఈయన పాదయాత్ర చేస్తారు.

జిల్లాపరిషదధ్యక్షుడు శ్రీ సుధాకర్‌పాటిల్ అధ్యక్షతన బహిరంగసభ జరిగిన అనంతరం ఈ యాత్ర ప్రారంభమైంది. ఈయనతో మరో 15 మంది కార్యకర్తలుకూడా ఈ యాత్రలో పాల్గొంటున్నారు.

హుజురాబాద్‌లో "మహాత్మా గాంధి" సూపర్ బజార్

హుజురాబాద్, డిశంబరు 22: నిత్యావసర వస్తువులను నిర్ణీత ధరలకు ప్రజలకు అందజేయుటకుగాను, ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ఇటీవలయిక్కడ 'మహాత్మా గాంధి' సూపర్ బజారు ప్రారంభించబడింది. ప్రస్తుతానికి 60 వేల రూపాయలతో జనరల్ స్టోరును, శక్కర గోధుమల స్టోరును, బట్టల స్టోరును నిర్వహిస్తున్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో సూపర్ బజారు పాలకవర్గం ఉపాధ్యక్షులు శ్రీ ఆరిగి రెడ్డి, కాశీ విశ్వనాథరెడ్డి, గ్రామపంచాయతి అధ్యక్షులు శ్రీ బి. జగన్నాథనాయుడు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ దేవరకొండ పాండునందన్ జి, స్థానిక మహిళా మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి యస్. కమలాదేవి పాల్గొన్నారు.

గుజరాత్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం: బారువా వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 22: గుజరాత్ జిల్లా, తాలూకా పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు లభించిన ఘనవిజయం, కాంగ్రెస్ విధానాలకు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వానికి ప్రజల మద్దతును సూచిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవకాంత్ బారువా అన్నారు.

మిగతా దేశమంతటితోపాటు గుజరాత్ కాంగ్రెస్ వాదులు సమైక్యంగా నిలిచి జనతా ప్రభుత్వాన్ని ఎదిరించినందుకు వారిని అభినందించాల్సి ఉంటుందన్నారు.

ఆదోని వ్యాపారులకు ఆదాయపు పన్ను అధికారుల విజ్ఞప్తి

ఆదోని, డిసెంబరు 22: కలంటరీ డిస్కౌంట్ పథకంక్రింద ప్రభుత్వం యిచ్చిన అవకాశాలను వినియోగించుకొని స్థానిక వ్యాపారులు, పారిశ్రామికులు తమ ఆదాయాలు, సంపదల వివరాలు స్వచ్ఛందముగా ప్రకటించి తమ దేశభక్తిని చాటుకోవాలని అనంతపురం రేంజి ఆదాయపుపన్ను అసిస్టెంటు కమీషనరు శ్రీ ఎం. ఎ. ఖన్, స్థానిక అధికారి శ్రీ సి. వి. రమణరావు విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు విట్టా క్రిష్ణప్ప, ఎం. కె. సాబ్ జియాని, టి. జి. కృష్ణమూర్తి, హిందూమల్ ఎం. షా అధికారులకు స్వాగతం పలికారు. (స్వ. వి.)

వీలునామా నోటీసు

విల్ కేసు నెం. 6/1975

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా మోటూరు (గ్రామకాపురస్థుడులంకాయల పుల్లయ్యగారి) కుమార్తె రామకృష్ణయ్య తన తాలూకు మోటూరు (గ్రామంలో యు. 6.83 ట్సు భూమిని తన అనంతరము తన భార్య లక్ష్మీ నరసమ్మకున్నూ, యు. 2.00 తన రెండవ కుమారుని కుమార్తె కోడకంకర వరప్రసాద్ కున్నూ, యు 5.40ట్సు తన పెద్దకుమార్తె కుమార్తె శివరామకృష్ణప్రసాద్‌కు చెందులాగునవయున్నూ తాను తేది.7.9.1969 న వ్రాయించి రిజిష్టరు చేయించివిచిల్లు రద్దు పరచనట్లున్నూ, మొదలగు విషయములతో 1970 సం. సెప్టెంబరు నెల 14వ తేదీన మోటూరు(గ్రామములో ఒక విల్లువ్రాయించి యిచ్చి సదరువిల్లు రిజిష్టరు చేయకుండనే తేది. 19.5.1972న మోటూరుగ్రామంలో చనిపోయినాడని చెప్పుచూ ఆయనభార్య లక్ష్మీ నరసమ్మ సదరు విల్లును రిజిష్టరు చేయుటకై యీ ఆఫీసులో తేది. 6.12.1975న దాఖలు చేసి వున్నది. కనుక సదరు వీలునామా ఉత్పత్తి విషయమై గుడివాడ సబురిజిష్ట్రారు వారి ఆఫీసులో తేది. 8.1.1976న పగలు గం 10.30 ని.లకు వివరణ వాయిదా చేయబడినది.

గనుక సదరు వీలునామా ఉత్పత్తిని ఆక్షేపించుగోరువారు సదరు వాయిదానాటికితమకు గల సాక్షి, సాధనములతో స్వయంగాని లేక అధికారము పొందిన వకీలు ద్వారా గానిహాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును.సాక్షులకు సమను చేయించుకోవలసిన ఎడలవాయిదా తేదీకి 10 రోజులు ముందుగ హాజరై యీ ఆఫీసు ద్వారా సమనులు జారీ చేయించుకొనవచ్చును.

(సం) కె. ఆర్. ప్రభాకర్,
సబ్‌రిజిష్ట్రారు, గుడివాడ.
సబురిజిష్ట్రారువారికార్యాలయం, గుడివాడు
తేది 6-12-1975.

నిజామాబాద్‌జిల్లా పరిషత్‌కు ప్రప్రథమ హరిజన అధ్యక్షుడు

నిజామాబాదు, డిసెంబరు 22: నిజామాబాదుజిల్లా పరిషత్తుకు హరిజన నాయకుడు శ్రీ బొడె నిర్మలవీరయ్యను అధ్యక్షుడుగా నియమించారు. తెలంగాణాలో ఒక హరిజను జిల్లాపరిషత్తు అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలను స్వీకరించడం ఇదే ప్రప్రథమం.

పదవీ స్వీకారోత్సవానికి శాసనసభ్యులు శ్రీ నారాయణరెడ్డి, డాక్టర్ వి. చక్రధర్ మొదలైనవారు విచ్చేసి శ్రీ వీరయ్యను అభినందించారు.



శ్రీ బి. ఎస్. వీరయ్య

నిజామాబాదుజిల్లాలో శ్రీ వీరయ్యను ఎరగని హరిజనుడులేడు, ఆయన 1930లో జన్మించారు. మెట్రిక్‌వరకు చదివారు. 1949 నుంచి 52 వరకు ఉపాధ్యాయుడిగా పని చేశారు. తర్వాత ప్రజాసేవా కార్యక్రమాలకు పూనుకున్నారు.

నిజామాబాదు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడుగా, పురపాలక సంఘం ఉపాధ్యక్షుడుగా, జిల్లా ప్రణాళికా సంఘం ప్రముఖుడుగా, సాంఘిక సంక్షేమశాఖ సలహామండలి సభ్యుడుగా జిల్లా సైద్యశాఖ సలహామండలి సభ్యుడుగా పలువదవులలో ఆయన కృషి చేశారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెసు కమిటీకి ఉపాధ్యక్షుడుగా వున్నారు. హరిజన—గిరిజన తరగతుల గృహనిర్మాణ సంఘం డైరెక్టరుగా కూడా పెక్కు ప్రజాహితకార్యాలు నిర్వహిస్తున్నారు.

నిజామాబాదుజిల్లా పరిషత్ అధ్యక్షుడు అస్వస్థతగా వున్నందువల్ల శ్రీ వీరయ్య ఆ పదవిని స్వీకరించారు. (స్వ. వి.)

కాకినాడలో మహిళలు నిర్వహించే తపాలా కార్యాలయం

కాకినాడ, డిసెంబరు 21: కాకినాడ పట్టణంలోని సూర్యారావుపేటలో అందరు స్త్రీలు నిర్వహించే తపాలా కార్యాలయానికి శాసన మండలి సభ్యురాలు శ్రీమతి వై. సావిత్రిదేవి ప్రారంభోత్సవం చేశారు. శాసన సభ్యురాలు శ్రీమతి గాదం కమలాదేవి అధ్యక్షత వహించారు. ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంలోను మహిళలు నిర్వహించే ఒక తపాలా కార్యాలయాన్ని ప్రారంభించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. వచ్చేనెలలో కాకినాడలో మహిళా సూపరింటెండెంటు బజారు ఏర్పాటు కాగలదన్నారు. తపాలా కార్యాలయాల సూపరింటెండెంటు శ్రీ బాలరామ్ స్వాగతం చెప్పారు. శ్రీ ఎన్. ఎస్. కృష్ణాజీ మాట్లాడారు.

కాకినాడ—సామర్లకోటల మధ్య మెయిల్ మోటారు సర్వీసు ప్రవేశపెడతామని శ్రీ బాలరామ్ చెప్పారు.

సబ్‌పోస్టు మాస్టర్ కుమారి వి. శేషమ్మ వందన సమర్పణ చేశారు.

ఈ మధ్య విజయవాడలో జరిగిన జూనియర్ నేషనల్ వాలీబాల్ టోర్నమెంటులో ప్రథమ బహుమతి అందుకుంటున్న పశ్చిమబెంగాల్ బాలికల జట్టు

తాజా వార్తలకు తప్పక చదవండి!

ఆంధ్రప్రదేశ్ నందలి అన్ని ముఖ్య ప్రాంతములలోను, జంట నగరాలైన హైదరాబాద్ & సికింద్రాబాద్ లందు మద్రాసు మహానగరము నందు విస్తృతంగా విక్రయింపబడే

ఆంధ్రపత్రిక
(దినపత్రిక)
(హైదరాబాదు మరియు విజయవాడ నుండి యేకకాలములో ప్రకటింపబడుచున్నది)

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది)

భారతి
(ప్రముఖ సాహిత్య మాస పత్రిక)

5-9-49, హిల్‌ఫోర్ట్ అనెక్సు, బషీర్‌బాగ్,
పి. బి. నెం. 1028
హైదరాబాద్ - 29.
తంతి: PATRIKA ఫోన్: 36992 & 35867

ఆఫీసులు:
మద్రాసు ✠ విజయవాడ
ప్రతినిధులు:
బొంబాయి ✠ కలకత్తా
న్యూఢిల్లీ ✠ బెంగుళూరు

OBH-5374 TL

టాటావారి 501
ఇప్పుడు ఆకర్షణీయమైన క్రొత్త రేపరులో!

తెల్లని డైమండ్ మీద 501యొక్క ఎర్రని పేరు కోసం తప్పక చూడండి. అసలైన టాటా ఉత్పత్తి పైన మాత్రమే దీనిని మీరు చూడగలరు.

టాటావారి 501—భారత దేశపు అత్యంత జనప్రియమైన ఉతికే సబ్బు యొక్క నకిలీలు చాలా వస్తున్నాయి. మీరు మోసగించ బడకుండా యుండుటకు, మీకు టాటా వారి 501 సబ్బు ఆకర్షణీయమైన క్రొత్త రేపరులో సమర్పించ బడుతోంది. ఈ క్రొత్త రేపరును మీరు చూడగానే గుర్తించగలరు. రేపరు మాత్రం క్రొత్తది గాని సబ్బు అదే—మీ ప్రియమైన 501!

- అంత గొప్పగా శుభ్రపరచి, తెల్లదనం ఇచ్చు శక్తి
- అంత తేలిక ఉతుకు (బట్టలను కొట్టనవసరం లేదు)
- అంతటి దీర్ఘకాలపు, మన్నిక.

501—కోట్ల కొలది ప్రజలకు పసందైనది.

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. మార్గశిర బహుళ పంచమి 1975 డిసెంబరు 23 మంగళవారం బహుళ పంచమి ప. 1—25, మఘ రా. 11—38 వర్జ్యం ప. 12—16 ల 1—47 కు.

1975 డిసెంబరు 24 బుధవారం బహుళ షష్ఠి ప. 11—25, పూర్వ ఫల్గుణి, రా. 10—18, వర్జ్యం ఉ. 7—12 ల 8—42 కు, వర్జ్యం తె. 5—05 ల.

ఆంధ్రపత్రిక

ఒరు లేయని మునరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా నొరులకు నది సేయకునికి ఫలాయణము పరమ ధర్మపథములెల్లన్. (మహాభారతము)

శ్రీ రాక్షస సం. మార్గశిర బహుళ పంచమి మంగళవారం

వియన్నాలో దౌర్జన్యం

ప్రపంచం అంతటా జరుగుతున్న దౌర్జన్యకాండలో వియన్నాలో జరిగినది ఒక చిన్న భాగం మాత్రమే అనుకొనటానికి వీలులేదు. ఈ దౌర్జన్య చర్య పెట్రోలు సంపద అభివృద్ధికంగా కలిగిన కొన్ని పశ్చిమ ఆసియా దేశాల ప్రతినిధులకి వ్యతిరేకంగా జరిగినది. శ్రీ యు తు లు యుమానీ, అమూజిగార్ ప్రభృతులు చమురు సంక్షోభం తరువాత వింతో ప్రహారం పొందారు. చమురు సంపదకల ఈ దేశాలు తమ కేంద్ర కార్యాలయాన్ని యూరోపు మధ్యలో, ఒక పాశ్చాత్య దేశం రాజధానిలో నిర్భరపరుచుకున్నారు. ఆస్ట్రియా రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం తటస్థదేశంగా పేరు తెచ్చుకొనగలిగింది. ఇక్కడ అరబ్బుషేకులు మంత్రులు, ఇతరులు సురక్షితంగా ఆతిథులకి గెరిల్లాల ప్రహారం తమ దేశాలు చేరుకుంటారని ఆశించ ఉండగలదని ఎందరో అనుకుని ఛాలి. ఉండరు. చివరికి పదకొండుగురు ప్రముఖులు దౌర్జన్యవాదుల బందీలు అయ్యారు. ఈ పని చేసినవారు కూడా అరబ్బులే అని తెలుస్తుంది. ఇస్రాయిల్‌తో అరబ్బులు సంధి కుదుర్చుకొనరాదనేవారు కొందరు ప్రపంచాన్ని అచ్చెరువులో ముంచటానికి కొందరు మంత్రులని నిర్బంధించి వారిని మరొకదేశం—అల్జీరియా అని వార్తలు సూచిస్తున్నాయి.—తీసుకుపోతున్నారు. గెరిల్లాలు లేక దౌర్జన్య వాదులు లిబియా, అల్జీరియా, ఇండోనేసియా మొదలయిన దేశాలు తమకి మిత్రదేశాలనీ, సౌదీఅరేబియా కువయిట్, ఇరాన్ మొదలయినవి మాత్రమే తమ ఆగ్రహానికి గురి అయినాయనీ ప్రకటించారు. ఈ వర్గీకరణ పశ్చిమ ఆసియా రాజకీయాలని కొంతవరకు ప్రతిబింబిస్తోందని అనవచ్చు. కాని ఇరాన్ ఎప్పుడూ పూర్తిగా అరబ్బులకి అనుకూలంగా ఇస్రాయిల్ ద్వేషాన్ని పెంచుకొనలేదు. కువయిట్, ఇరాన్‌ల మధ్య కూడా కావలసినంత వైరం ఉంది. గెరిల్లాలు ఇరాన్ సంగతి పట్టలేదు. దీనంతటినీ పరిశీలించి చూసినట్లయితే వియన్నాలో జరిగిన దౌర్జన్యచర్య ఒక ప్రత్యేకమయిన విధానాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదిగా కనిపించదు. ఈ సందర్భంలో వెనిజులా అధ్యక్షులు చేసిన విజ్ఞప్తిని గమనించాలి. దౌర్జన్యకాండకి వ్యతిరేకంగా అంతర్జాతీయంగా ఒక ఒప్పందం జరుగాలని ఆయన అన్నారు. దీని విషయమయి అమెరికా, రష్యా, చైనాల సహకారం కావాలని ఆయన అన్నారు. ఎక్కువ నిర్బంధాలు లేని సమాజాలలో ఒప్పందాలు ఎక్కువగా పని చెయ్యలేవు. అరబ్బుదేశాలనుంచి కొందరు వచ్చి ఇతర దేశాలలో దౌర్జన్యకాండ జరుపదలుచుకుంటే వారిని నివారించటం తేలిక కాదు. హింసావాదాన్ని బలపరిచేవారి మనస్సులని మార్చటానికి కొంత ప్రచారం కూడా అవసరం. ఓపెక్ దేశాల మంత్రులు, ఇతరులు సురక్షితంగా తమ దేశాలు చేరుకుంటారని ఆశించ ఉండగలదని ఎందరో అనుకుని ఛాలి.

విపరీతంగా "ఫీజులు" గుంజే డాక్టర్లపై ప్రభుత్వ నిఘా

బెంగుళూరు, డిశంబరు 22: రోగుల నుంచి విపరీతంగా 'ఫీజుల' గుంజే డాక్టర్లు, ప్రయివేటు నర్సింగ్‌హోంలను ప్రభుత్వం ఒక కంట కనిపెట్టి చూస్తూనే ఉంటుందని కర్ణాటక ఆరోగ్యమంత్రి శ్రీ హెచ్. సిద్ధవీరప్ప హెచ్చరించారు.

రు. 80 లక్షల ఖర్చుతో నిర్మించనున్న అంబుభంతస్తుల అనుసత్రి భవనానికి శంకుస్థాపన జరిగే సందర్భంగా ఏర్పాటైన సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, అధునాతన పరికరాలతో, సమర్థులైన డాక్టర్లతో నడుస్తున్న కొన్ని ప్రయివేటు వైద్యసంస్థలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకపోవడాన్ని ఆయన విపరించారు. ధనవంతులే వారు వసూలుచేసే 'ఫీజులు' చూచి బెదిరిపోతున్నారని చెప్పారు.

ఈ విధమైన 'దురాశ' డాక్టరులకు పనికిరాదు. సేవాదృష్టితో వైద్యంచేసే డాక్టరును తమ తల్లిదండ్రులు ఎంతో గౌరవించేవారన్నారు.

భారతదేశంవంటి జనబాహుళ్యం గల దేశంలో, ప్రజల వైద్య, ఆరోగ్య అవసరాలను ప్రభుత్వం ఒక్కటే తీర్చటం సాధ్యం కాదు. ప్రయివేటు సంస్థలుకూడా ఇందుకు తోడ్పడాలి. అన్నారాయన.

ఫారిశ్రామికీకరణ వేగంగా జరుగుతుండటం, జనాభా పెరుగుదలతో పాటు కొన్ని ఆరోగ్యసమస్యలుకూడా తలెత్తాయి. ఆసుపత్రులు ప్రత్యేకించి ప్రభుత్వ ఆసుపత్రుల రోగులతో నిండిపోవడం, వాటిలో తగు సిబ్బంది, మందులు, ఇతర సౌకర్యాలు లోపించడాన్ని గురించిన ఫిర్యాదులు అప్పుడప్పుడు వినం వింటూ ఉంటాం. వీటిలో కొన్ని నిధుల కొరత వల్లనో, మానవ వైఫల్యాలు కారణంగానో ఏర్పడుతుండవచ్చు. పరిమిత నిధులతో నీలయినంతవరకు ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు సమకూర్చేందుకే ప్రభుత్వం కృషి చేస్తోంది అని శ్రీ సిద్ధవీరప్ప అన్నారు.

గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాదియా అంకుస్థాపన చేస్తూ, గ్రామీణుల వైద్య సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు.

యూనిట్ ట్రస్ట్

లాంబాయి, డిసెంబరు 22: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ధరలు డిసెంబరు 23వ ఇన్సూరెంటాయి: అమ్మకం రూ. 10—55 కొనుగోలు 10—25.



తెలంగాణాను సుభిక్షం చేయగల పోచంపాడు ప్రాజెక్టు: ఒక సమీక్ష

హైదరాబాద్‌కు పశ్చిమోత్తరంగా సుమారు 150 కిలో మీటర్ల దూరంలో నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలు కలిసే సరిహద్దులో పోచంపాడు ప్రాజెక్టు నిర్మించబడుతున్నది. పోచంపాడు అనే గ్రామం ప్రస్తుతం లేదు. అది ఆనకట్ట వెనుకగల రిజర్వాయర్‌లో మునిగిపోయింది.

మన రాష్ట్రంలోని పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఇది ఒకటి. దీనికి 1963 జూలైలో అనాటి ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూశంకుస్థాపన చేశారు. నిధులకొరతవల్ల పని సరిగా సాగలేదు. 1968 నుంచి ప్రాజెక్టు నిర్మాణం కొంత చురుకుగాసాగింది. 1970 జూలై 24వ తేదీన ప్రధానంగా కుడికాల్వకు 36 కిలో మీటర్ల దూరంవరకు నీరువదిలారు. ఇందువల్ల 25 వేల ఎకరాలలో సాగుకు నీరు అందుతుంది. 1973 జూలైలో ఈ కాల్వలోనే 68 కిలో మీటర్ల దూరంవరకు నీరు వదిలారు. ఇందువల్ల మరి 28 వేల ఎకరాలకు నీరు అందింది. అలాగే నాల్గవ ప్రణాళికాంతానికి అనగా 1974 ఫిబ్రవరి నాటికి కాల్వలో 82 కిలో మీటర్ల దూరంవరకు నీరు వదలడంతో ఈ ప్రాజెక్టువల్ల అప్పటికి మొత్తం 1.50 లక్షల ఎకరాలకు నీటివసతి కలిగించబడింది.

ఇక్కడ డాం నిర్మాణంలోపాటు, కాల్వల త్రవ్వకం పని కూడా కొనసాగుతున్నందువల్ల ఏటేటా సాగుకు నీటివరఫరా పెరుగుతున్నది.

డాం నిర్మాణానికి రు.45 కోట్లు ఖర్చు కాగలదని అంచనా. 1977 జూలై నాటికి 2.25 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. 1979 నాటికి కుడి కాల్వను 123 కిలో మీటర్ల దూరం వరకు త్రవ్వి 4.15 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయాలని కొత్త అంచనాల ఆధారంగా లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నాల్గవ ప్రణాళికలో 30.32 కోట్ల రూపాయలు కేటాయించారు. దీనిలో కేంద్ర సహాయం క్రింద రు. 9 కోట్లు, లెంగినా ప్రాంతీయ సంఘం నిధుల నుంచి అరు కోట్లు దుర్భిక్ష నివారణ నిధులనుంచి 2.85 కోట్లు లభించాయి. ప్రణాళిక ప్రారంభంలో 11.39 కోట్లు వున్నాయి. అనగా నాల్గవ ప్రణాళికా కాలంలో ఈ ప్రాజెక్టు కోసం మొత్తం రు. 59.56 కోట్లు ఖర్చు చేశారన్న మాట.

ఇక అయిదవ ప్రణాళికలో రు. 56.42 కోట్లు కేటాయించారు. 75—76 కు మొదట కేటాయించిన రు. 15 కోట్లను, సవరించిన అంచనాల ప్రకారం రు. 18 కోట్లకు పెంచారు. మట్టిరు డాం నిర్మాణం ఖర్చు కూడా దీనిలోనే చేరి వుంటుంది. ఈ యేడాదిలో అక్టోబరు చివరి వరకు 6.23 కోట్లు ఖరు చేశారు.

ప్రపంచ బాంకు సహాయం

ఈ ప్రాజెక్టుకు సహాయం చేయడానికి ప్రపంచ బాంకు అంగీకరించగా 1971 లో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం రు. 30 కోట్ల చబుణం లభిస్తుంది. ఇందువరకు దీనిలో రు.26.23 కోట్లు మరకు ఋణ సహాయం లభించింది.

రాతి ఆనకట్ట నిర్మాణం కొంతభాగం జరిగింది. కుడి, ఎడమ భాగాలలో మట్టి ఆనకట్ట నిర్మాణం కూడా జరుగుతున్నది. మట్టి ఆనకట్టలో ఇది చాలా పెద్దదనిది ఇంజనీర్లు చెప్పారు. 1976 జూలైనాటికి రాతిఆనకట్ట స్పిల్‌వే ఎత్తును 1045 అడుగులకు, మట్టి ఆనకట్టు ఎత్తును 1096 అడుగులకు పెంచాలని నిర్ణయించబడింది. ఈ కార్యక్రమం అమలుజరిగితే 46 గ్రామాలు మునిగిపోతాయి. అందువల్ల 14 గ్రామాల ప్రజలను భూలీడేయింపులు పునరావాసం కల్పించారు. మరి 11 గ్రామాల ప్రజలకు పునరావాస కార్యక్రమం కొనసాగుతున్నది.

కుడికాల్వ నిర్మాణం

ప్రపంచ బాంకు కార్యక్రమం ప్రకారం 116 కిలో మీటర్ల వరకు త్రవ్వకం మొదలైన కార్యక్రమాలు కొనసాగుతున్నవి. 82 కిలో మీటర్ల దూరంవరకు కాల్వత్రవ్వకం, లైనింగుపూర్తి అయింది. మిగతా భాగంలో ముఖ్యమైన పొరంగ మార్గం పని 40 శాతం పూర్తి అయింది. పొరంగం త్రవ్వకాన్ని 1974 సెప్టెంబరులో ప్రారంభించారు. వచ్చేయేడు జూలైనాటికి ఇది పూర్తి కాగలదని ఇంజనీర్లు తెలియజేశారు. దీని పొడవు 991 అడుగులు. దీని ద్వారా 7340 క్యూసెక్కుల నీరు విడుదల కాగలదు.

కొరట్టువాగు క్రింద 1972—73లో ఈ కాల్వకు స్పైఫన్ నిర్మించారు. ఇందుకు రు. 59 లక్షలు ఖర్చు అయింది. దీని పొడవు 400 అడుగులు. ఇది మనదేశంలోని స్పైఫన్లలోకెల్లా పెద్దది. నిర్ణీత లక్ష్యం ప్రకారం కుడికాల్వను సుమారు 200 కిలో మీటర్ల దూరంవరకు త్రవ్వవలసి వున్నది.

పెదవాగుపై రు. 120 లక్షల వ్యయంతో రెండు అక్విడెక్టులు నిర్మించారు. ఇవికాక పింటకాల్వల నిర్మాణం కూడా కొనసాగుతున్నది.

ఆయకట్టు అభివృద్ధి కోసం 460 కిలో మీటర్ల పొడవుగల రోడ్డు నిర్మించాలన్న లక్ష్యం వున్నది. సార్వత్ర ప్రణాళికలో 212 కిలో మీటర్ల పొడుకు రోడ్డును నిర్మించే కార్యక్రమం ప్రారంభమైంది. ఇది ఈ యేడాదిలో పూర్తి అవుతుంది. ఈ యేడాదిలో రోడ్ల నిర్మాణానికి రు. 52 లక్షలు కేటాయించగా గత లక్ష్యాలు వరకు రు.15 లక్షలు మాత్రమే ఖర్చు చేయబడినవి.

ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు

శాస్త్రీయ పద్ధతిలో సాగు భూములను అభివృద్ధిచేయడానికి పది గ్రామాలను ఎన్నుకున్నారు. వీటిలో పోరుమల్లా, ముల్కంపేట, కోరట్ల గ్రామాలలో 'ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు' ప్రారంభించారు. ఇవి ఇతర గ్రామాలలో భూములు శాస్త్రీయపద్ధతిలో అభివృద్ధి చేయడానికి ఆదర్శప్రాయం కాగలవు.

నీటి ప్రవాహానికి ఏలుకలిగించే రాతి ఆనకట్టను (స్పిల్‌వే) 765 మీటర్ల పొడవున, మిగతా రాతికట్ట భాగాన్ని 193 మీటర్ల పొడుకు నిర్మించవలసి వుంది. మట్టిఆనకట్టను 13640 మీటర్ల పొడవున నిర్మిస్తారు. రాతిఆనకట్టను 140 అడుగుల ఎత్తువరకు, మట్టి ఆనకట్టను 125 అడుగుల ఎత్తువరకు నిర్మిస్తారు

రిజర్వాయరు పూర్తిగా నీరుతీసినప్పుడు అది 175 చదరపు మైళ్లు విస్తరిస్తుంది

(ఇంకా ఉంది)

"ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి

కలో కల్లు-సారాయి

అర్యా, ఆదిలాబాదుజిల్లాలో కొందరు కల్తీ కల్లు అమ్ముతున్నారు. సారాని కూడా కల్తీ చేస్తున్నారు. అధికారులు గమనించ కోరుతాను.

పాగోదియాల్, విద్యాసాగర్, ఆదిలాబాదు— 504001.

'ఫ' కాదు

అర్యా, రాజమండ్రి—కాకినాడ కెనాల్ రోడ్డుపై గల ఆర్. టి. సి. బస్‌స్టాపుల వద్ద వూరు పేరు వ్రాసి 'బస్‌స్టాప్' అని వ్రాసియున్నారు. బస్‌స్టాప్‌కు బదులు బస్ స్టాఫ్ అని వ్రాసియున్నారు. కావున ఆ పనిని చక్కదిద్దిన బాగుండును.

బి. మహాలక్ష్మి, అనపర్తి, తూ. గో. జిల్లా.

ఆస్పరోడ్డు దుస్థితి

అర్యా, ఆలూరు తాలూకాలోని మలగవల్లు— ఆస్పరి వయా జొహరాపురం రోడ్ ప్రయాణానికి యోగ్యంగా లేదు. 13 కి. మీ లు గల ఈ రోడ్‌ని పి. డబ్ల్యు.డి. వారు బాగు చెయ్యాలి.

యస్. సేతురావు, జొహరాపురం, క. జి.

ఆంధ్రప్రదేశ్ లేబర్ యూనియన్ మనవి

అర్యా, నాగార్జునసాగర్, ప్రకాశం జిల్లా గ్రామాల్లోని 'ఆయకట్' 1. కొనిజన, 2. వల్లపల్లి, 3. గుంటుపల్లి, గ్రామాలు సుమారు 12,000 వేల ఎకరాలు గల ఈ ప్రాంతములు 1961 లో ఆయకట్ కింద చేర్చి రాజకీయ కారణాలవల్ల 1964 లో ఆయాకట్‌నుంచి తొలగించబడి 'కమర్షియల్' వ్యాపార పంటల నిమిత్తమై పట్టిలివేసినట్లుగా ప్రకటించుట జరిగినది. ఈ భూములన్నియు, గరవ నేలలు, తుప్పనేలలు, ఎర్ర నేలలు, ఎనిటి నేలలుగా ఉన్నందున వ్యాపార పంటలకు తగినట్టివి కావు. ఈ గ్రామాలలో నూటికి తొంబైమంది ఏనుగబడిన తరగతులకు చెందిన ఒడ్డెర, సాలి, మాల, మాదిగ ఎరుకల యానాది, లంబాడి కులములకు చెందిన కులాలవారు. పై పెనుకబడిన జాతులకు చెందిన పై గ్రామాల భూములు నీరు లేనిదే పంటల నియ్యజాలదు. పెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లా అద్దంకి తాలూకాలో ఈ 12,000 వేల ఎకరములకు నాగార్జున సాగర్ ఆయకట్ కుడి కాలువ నుండి 1961 లగే నిర్ణయించిన కొమ్మమూరి వారి పథకం వద్దు వల్లపల్లి, కొరుతో డిస్ట్రిబ్యూటర్‌లోగ నిర్ణయించిన ప్రకారము వెంటనే ఇప్పించవలసిందిగా మనవి చేస్తూ యున్నాము.

వి. లక్ష్మీనారాయణ, ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ భారత గ్రామీణ కార్మిక యూనియన్, 21 ఎ. వోల్డ్ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్, హైదరాబాదు.

తెలుగు మహాసభలు: ప్రకటించిన బహుమతులు

అర్యా, ప్రపంచ తెలుగు మహాసభల సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్స్ ఉపాధ్యాయ సంఘము వారిచే ప్రదర్శనశాల నిర్వహించబడినది. అందు పాల్గొన్న పాఠశాలలు ఉపాధ్యాయ, విద్యార్థులకు, యోగ్యత పత్రములు, బహుమతులు ఆంధ్రప్రదేశ్ ఆర్ట్స్ కురియు క్రాఫ్ట్స్ సంఘం, సత్రేనపల్లి వారిచే ప్రకటించబడినది. కాని ఇంతవరకు యోగ్యతా పత్రములు, బహుమతులు అందచేయబడలేదు. ఎంతో ఉత్సాహముగా పాల్గొన్న వారందరికి కనీసపక్షం యోగ్యతా పత్రములు అందజేయక పోవుట విచారకరము.

ముత్తాల వీరబ్రహ్మం, దారు శిల్పోపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోవెలకుంట, కర్నూలు జిల్లా (ఆం. ప్ర.)

నూతన గ్రంథాలకై విజ్ఞప్తి

అర్యా, హుజూరాబాద్ పట్టణములోని జనాభా 18 వేలకు పైగా ఉన్నది. ఇచ్చట విద్యావంతులు ఇంటింటా ఉన్నారంటే అందులో చాలమంది ఉద్యోగులేనంటే అతిశయోక్తి కాదు. ఒక కాలేజీ, రెండు హైస్కూళ్లు, ఇంకా 5, 6, ప్రాథమిక పాఠశాలలు గలవు ఈ పట్టణములో ఒక చిన్న గ్రంథాలయం మాత్రమే ఉండుట కడు విచారకరం గాన జిల్లా గ్రంథాలయాధికారులని హుజూరాబాద్ గ్రంథాలయమునకు తగిన పుస్తకాలు కలిగిస్తూ తగినన్ని పత్రికలు, నూతన గ్రంథాలను సమకూర్చాలనియు, గ్రంథాలయమును ఇప్పటి బిల్డింగ్ నుండి మార్చి తగిన వసతులు గల వేరొక బిల్డింగునకు మార్చగలరని హృదయపూర్వకంగా కోరుచున్నాము

ఎం. ఎ ఇయ్యూన్. ఇతరులు, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా.

వేటపాలెం సమితికి మార్చాలి

అర్యా, మా గ్రామం కొరిశపాడు పంచాయితీ సమితిలో ఉంది. మాకు ఎలాటి సౌకర్యాలూ లేవు. మా గ్రామాన్ని వేటపాలెం సమితికి మారిస్తే మంచిదనుకుంటున్నాను.

పరిది జవహర్‌లాల్, భీమవరం, అద్దంకి తాలూకా, ప్ర. జి.

పంటల పరిస్థితి

అర్యా, ఈ సం. రం అతివృష్టి వలన జిల్లాలో పడిన పెట్ట పైర్లన్నీ పిడలు పోయినవి. రైతులు చాలా బాధపడుతున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే ఈ దిగువ చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి.

1. జిల్లా అంతటా కుప్పిగ భూములకు శిస్తు రెమిషన్ ఇవ్వాలి.
2. వాణిజ్య పంటంపై పడిన సిస్టు ఈ సం. రం. రద్దు చేయాలి.
3. తెనే— ప్రస్తుతం ఒక ఎకరా తరి భూమిఉన్నా తెనే వసూలు చెయ్యాలని ప్రభుత్వ ఉత్తర్వు లున్నవి. ఇది బీద రైతులను దెబ్బతీస్తున్నది. దీనిని 5 ఎకరాలకు పెంచవలెను.
4. తగిపోయిన చెర్వులను వెంటనే మరమ్మతు కార్యక్రమం ప్రారంభించవలెను.
5. పర్చం వలన గాని, పిరడల వలన గానీ పడిపోయిన ఇండ్లకు పరిహారము వెంటనే చెల్లించవలెను.
6. అధిక వర్షం వలన పిడుంపోయిన పండ్ల మొక్కలకు వెంటనే నష్టపరిహారము ఇవ్వవలెను.
7. శ్రీశైలం ప్రాజెక్టు సకాలార్థ ప్రాజెక్టుగా పూర్తిపరచాలి. కృష్ణా జలాలను రాయలసీమ పాలకులు పట్టించవలెను.
8. పంచతి— జాతీయం చేసిన బ్యాంకుల పంచతి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడటంలేదు.

సహకార సంస్థలలో 10 ఎకరాల లోపు వారికి 100కి 75 శాతం అనే పరతును 20 ఎకరాల వరకు పెంచవలెను.

9. రైతులు పండించే పంటల ధరలు తగ్గినవి కనుక రసాయన ఎరువుల ధరలు తగ్గించవలెను.
10. 20 సూత్రాల అర్థిక కార్యక్రమం త్వరగా అమలుపరచాలి.

బి. సదాశివన్, కార్యదర్శి, పి. కాగుమానాయుడు, జిల్లా కమ్యూనిస్టు సమితి, అనంతపురం.

పత్రికా జర్నలిస్టులకి కూపనులు

అర్యా, ఆర్. టి. సి. అధికారులు వి. జి. జి. వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సరఫరా చేసే జాబితా ప్రకారంగని పత్రికాధిపతులనుండి పొందిన జాబితా ఆధారంగగని పట్టణ, గ్రామ ప్రాంతాల విలేకరులకి కన్‌సెషన్ బస్సు కూపనులు వెంటనే జారీ చేసి జిల్లా ముఖ్య పట్టణం, తదితర పట్టణ గ్రామ ప్రాంతి పత్రికా విలేకరుల మధ్య నేడున్న వివక్షతని తొలగించి న్యాయం చేయాలని కోరుచున్నాను.

తనివాడ విశ్వనాథశర్మ, జర్నలిస్టు కొవ్వూరు, వి. గో.

ఏడవ తరగతి కామన్ పరీక్ష ఫీజు

బందరు, డిశంబరు 21: 1976 సంవత్సరం ఏడవ తరగతి కామన్ పరీక్షలకు కృష్ణాజిల్లానుండి హాజరుకాగోరే ప్రయివేటు అభ్యర్థులు ఈ నెల 27 వ తేదీలోగా పరీక్ష ఫీజు పరీక్షాధికారి పేర పోస్టలుఆర్డరు తీసుకుని దాని దరఖాస్తుకు జతపరచి పంపాలి. 31వ తేదీలోగా దరఖాస్తులు చేరాలి. దరఖాస్తు ఫారములు బందరు డి. ఇ.వో. కార్యాలయం నుండిగాని, డివ్యూటీ ఇనస్పెక్టరు కార్యాలయం నుండిగానిస్వంతఅడ్రసులకవరులపై 40 పైసల స్టాంపులు అంటించి పొందవచ్చును.

నూళ్ళూరుపేటకు రైలు సౌకర్యం

నూళ్ళూరుపేట, డిసెంబరు 21 : గుమ్మడిపూడి లోకల్ రైలుబండిని నూళ్ళూరుపేటవరకు రాకపోకలు పొడిగించిన సందర్భంగా ప్రత్యేక ఉత్సవం జరిగింది. మద్రాసు డి. ఎస్. శ్రీ పార్థసారథి తదితర అధికారులు వచ్చారు. శ్రీ కాళంగి ప్రభాకర్ స్వాగతం చెప్పారు. శ్రీ కాళంగి రాజగోపాల్‌చెట్టి, శ్రీఐల్ ఆనందకృష్ణయ్య, శ్రీ బండారం మునికృష్ణయ్యల మాట్లాడారు. శ్రీమైరింగు గడులు నిర్మించాలని కోరారు. శ్రీకాళంగి రాజగోపాలచెట్టి వందన సమర్పణ చేశారు.

మాడూరిసమస్య

బిజిగేరి కొరత

(రు. 10 బహుమతి పొందిన లేఖ)

మా వూరిలో 3000 జనం ఉన్నారు. మాకు ప్రాథమిక గ్రంథాలయం లేదు. ఆర్. సెంబిలింగారెడ్డి, ఆర్. చిన్నలక్ష్మిరెడ్డి కుమారుడు, బిజిగేరి గ్రామం, చిగిరి పోస్టు, (కర్నూలు).

తుమ్మలపాలెం సమస్య

మా వూరి మాగాణిలో ఈసారి 10—12 బస్తాలు మాత్రమే పండాయి.

కె. నరసింహస్వామి, తుమ్మలపాలెం, విజయవాడ తాలూకా, (కృష్ణా).

లక్ష్మీపురం శ్మశానం

మా వూరి శ్మశాన స్థలాన్ని కొందరు మిరపదిబ్బలుగా వాడుతున్నారు.

గొళ్లమూడి ఉమా మహేశ్వరం, మధుసూదనరావు, లక్ష్మీపురం, పెండ్రపాడు పోస్టు, బాపట్ల తాలూకా, (గుంటూరు).

భూదాన మండలి ద్వారా 752 ఎకరాల పంపిణీ

హైదరాబాదు, డిసెంబరు 22: భూదాన యజ్ఞమండలి అధ్యక్షుడి ఆధ్వర్యంలో గత రెండు మాసాలుగా రాష్ట్రంలో హరిజనులకు, బలహీన వర్గాల వారికి 752 ఎకరాలు పంచిపెట్టి పట్టా పెట్టడించారు.

నల్గొండ జిల్లా యాదగిరి గుట్టలో ఏర్పాటుచేసిన భూదాన కార్యకర్తల శిక్షణ శిబిరంలో ఈ విషయం తెలియజేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో తొమ్మిది తెలంగాణా జిల్లాలనుంచి 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి, భూదానమండలి చైర్మన్ శ్రీ సి. వి. వారి శిబిరంలో ప్రసంగించారు.

ఇదినాలోదృష్టికోణం

కె. రామలక్ష్మి

ఏది సభ్యం? ఏ దసభ్యం?

'రాను రాను తెనుగు సినిమాల్లో బూతులు ఎక్కువైపోతోంది' అంటూ సుదీర్ఘంగా వివరణ యిచ్చారో పెద్దమనిషి. ఆయన చెప్పినవన్నీ విన్నాక 'ఇలాంటివేం మీకు నిత్య జీవితంలో తారసపడలేదా?' అని అడిగాను కుతూహలంగా. 'అంతమాత్రంచేత? ప్రతి చర్చ శృంగారమైన జీవనం దృశ్య కావ్యం అవుతుందా? కొట్టుకు చావడాలు, అసభ్య దూషణలు, అవమానపడడాలు, నీళ్ళాడాలు, తిరస్కారాలు... ఇవన్నీ తెరకెక్కించి కావ్య కావాలేమిటి? రోజూ స్నానం చెయ్యడం, రోజూ భోజనం చెయ్యడం— రోజూ... ఇంకేమనాలో తోచక కోపంతో మాట్లాడుకున్నారు. బాగా వయస్సు మళ్లిన మనిషేమో— ఈ కొత్త సమాజాన్ని జీర్ణించుకోలేకుండా ఉన్నారు అనుకున్నాను 'అది కాదండీ. సభ్యతకీ అసభ్యతకీ మధ్య గిరి ఎలా గీస్తారు? మంచికీ చెడుకీ నీ పుణ్యానికీ పాపానికీ లాగా ఎలా ఇక్కడ గీస్తారు? సభ్యత— ఇది దాటితే అసభ్యం అని ఎలా చెప్పారు? పూర్వంలో ఆ గిరి గదుపు దాటితే అన్నం. మరి ఈ రోజుకి కూపన్ మండూకంలాగా కొంచెంలో పడి ఉండే స్త్రీని చూసి మీరే పాపన తిన్నన్నారే? పూర్వం చదువుకోని ఆడది అంటిపెట్టుకుని ఉండేది. కాని ఏం లాభం? పరిస్థితులు మారిపోయాయి. ఇప్పుడు చదువుకోని ఆడపిల్లలు— ఎన్ని లక్షణాలున్నా—నిష్ప్రయోజనం అంటున్నారు. అలాగే పాతకాలపు ప్రపంచంలో ప్రవర్తనలో చేసే తాపత్రయపడడలో విలువలు వెలు వేరుగా ఉండవచ్చు సహజమే కదా' అన్నాను. ఈ మాట కాయనకి ఆర్థ కోపం తారసపడ్డాయనిపించింది. "అవునన్నా నీలాంటి వాళ్లు సమర్థిస్తారు. మా కర్ణద్వంద్వార పదాలు వంగ్యభావంలో ఏడిపిస్తాయి. బాగానే ఉండును. జానపద రీతి అంటూ మరీ పనికిమాలినగా రాస్తున్నారు. మాట్లాడు దొరికని కవులు 'వాకిటిగా ఉండాలో అతిథిగా ఉంటావో రాసేయడం నేర్చారువాళ్లు మరాడి చూడనట్లు పడలేని మా ప్రేక్షకులు తిన్నన్నారు. ఇదేమైనా బాగుందా? అన్నాను ఆయన మాటకి నవ్వచ్చింది. 'పాపం పాత్రధారి పేరు పెరి ఇదంతా పొగుడ్తున్నావా? అనుకుంటారు. సార్, వాళ్లకిదంతా పరిచయం ఉంటుందని మీరెలా అనుకుంటున్నారో? నా సినిమాలో ఆడపిల్ల జాకెట్టు కత్తిరించారట. కాని ఆ దృశ్యం నేనూ చూశాను. రిపీటెడ్ గా చూశాను. అయినా 'మేం చూశాం' అని ముక్తోమంటున్నారు. మీ రింక సంతోషపడకండి. ఇవాళ్లన్నా కంటుపడే అసభ్యతకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. మన సెన్సారియులు. ఇప్పుడిక చెప్పలేకపోయా అదీ— ఇదీ గలలు వినిపించుకొంటూ రేపా చూద్దాం' అన్నాను కాస్త కోపం తగ్గించాలని. కాని ఏం లాభం? పరిస్థితి అస్సలు కోపగించ దగ్గ పన్లు చేసేవాడికి తెలుస్తుంది. అందరికీ ఎలా తెలుస్తుంది? మన సినిమావారి పద్ధతులు తెలియని పెద్దలోకం వారిని 'అపార్థం' చేసుకుంటుందేమో అనిపిస్తుంది నాకు. అందుకే "మాటలు గంభీరంగానూ, పాటలు చౌకబారుగానూ ఉండాలండీ, లేకపోతే జనానికి పట్టదు అంటుంటారు. (చౌకబారు హాస్యం ఎలా ఉంటుంది కదా— అని కాబోలు) "పూర్వం ఈ జనానికి మంచి పాటలే పట్టేది మరి ఎందుకిలా అలుసైపోయారో" అన్నాను. ఆయన కాయన బదులు చెప్పలేదు. కాస్త ఆలోచిస్తే నాకే నో సమాధానంలాంటిది తోచింది. "పాటలు కాలకుండా నడిచిన" సినిమా సభ్యమైనదని. కాని ఈ సమాధానం పైకి వెంటనుగా నిజంగా నిలిచిపోదు. రేపు ఈ జనం దీనికి తలకిందులుగా ఏ 'న్యూవేవ్' చిత్రాన్నో 'మ్యూడ్ వేవ్' అంటున్నారు? తీస్తే కాబోలు) విజయవంతం చేస్తే అప్పుడి సభ్యత మారక తప్పదు. ఎలాంటి సినిమాలకి డబ్బు వస్తే అలాంటివి తీయడం వ్యాపార లక్షణంకదా. 'అలా' అని మరి బ్లూ ఫిల్ములు తీస్తే?, మన కర్మ. వాటికి డబ్బివ్వని చూసి ప్రోత్సహిస్తున్నవారి మాట లేని కక్ష తీసే వారి మీద ఎందుకంతటి అసహనం— ఆనా ను. "మొత్తాని కీ సమాజం కూడా రెండు పక్కల తన్నే గాడిద అంటారా' అన్నారు నవ్వుతూ. "కాదండీ ప్రేక్షకుల టేస

తక్కువ మార్కులు వచ్చినా

ఇంగ్లీష్ మీడియం డిగ్రీకోర్సుల్లో ప్రవేశం

(స్వకీయ విలేకరి)

తిరుపతి, డిసెంబరు 22: వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు బోధనాభాషగల బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం., డిగ్రీ తరగతులలో ఇంటర్, తత్సమానమైన ఇతర పరీక్షలలో ఇంగ్లీషులో 40 శాతంకన్న తక్కువ మార్కులు వచ్చినవారిని కూడా చేర్చుకుంటారు. విశ్వవిద్యాలయం ఆకడమిక్ కౌన్సిల్ మొన్న ఇక్కడ సమావేశమై వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇలా జరగాలన్న నిర్ణయాన్ని ఆమోదించింది.

అంతకే ముందు ఇంగ్లీషులో 40 శాతం లేదా అంతకన్న మార్కులు వచ్చిన వారిని చేర్చుకోగా, మిగతా సీట్లను 40 కన్న తక్కువ శాతం మార్కులు పొందినవారికి ప్రతిభాపురస్కారం కేటాయిస్తారు. ఇంతకు ముందు భాషే ఉన్న 40 శాతం మార్కులకు తక్కువ వచ్చిన విద్యార్థులను ఈ తరగతులలో చేర్చుకునేవారు కాదు.

1975—76 నుంచి అభినవ నియమంగా బహుళ పైచదువులను బి.ఏ.డిగ్రీలో అనుమతించడానికి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు చేసిన విజ్ఞప్తిని కూడా కౌన్సిల్ ఆమోదించింది. విశ్వవిద్యాలయాలో ఉపాధ్యాయులకు సంబంధించిన కోర్సులు ప్రవేశపెట్టే విషయాన్ని కూడా వీరు పర్యాలోచించారు.

ఉన్నత విద్యను ఉపాధికల్పనతో ముడిపెట్టడం విశ్వవిద్యాలయాల విరాళాల పంపిణీ విధానంలోని కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన ఉపాధ్యక్షుడు ప్రొ. కె. సచ్చిదానందమూర్తి సభ్యులు ప్రశ్నలకు సమాధానంగా తెలియచేశారు. ఏ కోర్సునూ ఉపాధి కల్పన కోర్సుగా పిలవరాదని, అలా చేసినట్లయితే కోర్సు పూర్తికాగానే తమకు ఉద్యోగాలు లభించగల్గిన విద్యార్థులకు అవసరంగా కల్పించినవారం కాగలమని విశ్వవిద్యాలయాల్ గ్రాంట్స్ సంఘం అభిప్రాయపడినట్లు ఆయన వివరించారు. అల్లా కాక అలాంటికోర్సులను 'అప్లైడ్ సైన్సెస్' అని పిలవదగునని సూచించినట్లున్నారు.

తిరుపతి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో కొత్త కోర్సులు

ఇక్కడి శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో త్వరలో ప్రింటింగ్, లేదా మెకానికల్, ఎలక్ట్రానిక్స్ కోర్సులు ప్రవేశపెట్టగలమని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తృత్వమండలి అధ్యక్షుని హోదాలో పనిచేసే సభ్యుడైన శ్రీ సి. అన్నారావు తెలియచేశారు.

ఎరువులనాడకం, లఘుతర వ్యవసాయ సంబంధమైన కార్యకలాపాలలో స్వల్పకాలిక శిక్షణ ఇచ్చేందుకు వీలుగా వ్యవసాయ పాలిటెక్నిక్ ఒకదానిని ప్రారంభించే విషయం ఆలోచించవలసిందిగా తాము ప్రభుత్వాన్ని కోరామని ఆయన చెప్పారు.

దేవస్థానం నగం ఖర్చు భరించి ప్రతి పదికన ఏర్పాటైన మహిళా పాలిటెక్నిక్‌లో కేటరింగ్ టెక్నాలజీ, కుటుంబ నియంత్రణ ప్రక్రియలలోనూ కోర్సులు ఏర్పాటు కాగల వన్నారు. మొదట్లో మీరాడింట ఒక వంతు ఖర్చు మాత్రమే భరించ అంగీకరించిన దేవస్థానం, ఇప్పుడు నగం ఖర్చు భరించ దానికి ఇష్టపడిం దన్నారు.

మహిళా "పాదయాత్రికుల" పర్యటన సమాప్తం

నార్వాగంబ, డిసెంబరు 22: సర్వోదయ ఉద్యమ ప్రచారం సందర్భంగా నెలుగురు మహిళా "పాదయాత్రికులు" 8వంద్ల పర్యటన ముగించుకుని నిన్నటికల్లా పానాల ఆశ్రమానికి చేరుకున్నారు. వారు కారి నడకన 16 రాష్ట్రాలలో 20 వేల మైళ్ల పర్యటించారు. ఇక్కడ భూదానోద్యమం రజతోత్సవ సమ్మేళనంలో వారు పాల్గొంటారు.

వారి పేర్లు: హేమాభరాలి, నిర్మల్ బేడ్, లక్ష్మీపకన్, దేవి రజ్వాని. ఆశ్రమం వద్ద శ్రీమతి శోభారనడే వారికి స్వాగతమిచ్చారు.

రాష్ట్రాలకు కిరసిన్ సప్లయి

న్యూఢిల్లీ, డిసెంబరు 22: రాష్ట్రాలకు కావలసినంత కిరసిన్ సంవత్సరమూ ఇంతవరకూ ఫిర్యాదు చేయనట్లు ప్రభుత్వ సమాచారశాఖ నేడొక ప్రకటనలో తెలిపారు.

ఈశాన్యరాష్ట్రాలలోనూ తగినన్నిలలు వున్నాయి. కొండప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు ముఖ్యంగా సన్నలులు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. 1975 లో మొత్తం 31 కోటి టన్నుల కిరసిన్ అందుబాటులో వుంది. ఇందులో 25 లక్షల టన్నుల దేశంలో ఉత్పత్తి అయింది. 6 ల. ట. రష్యానుంచి దిగుమతి అయింది.

ఎమ్మిగనూరువద్ద ఒక వ్యక్తి హత్య

హైదరాబాదు, డిసెంబరు 22: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు 4 కి. మీ. దూరంలో ఒకచోట బోయ మాదెప్పపై ఈ నెల 16 తేదీ సాయంత్రం బోయ హుస్సేన్ మరో 5 గురు బాకులతోను, కొడవళ్లతోను దాడి చేశారు. మాదెప్ప కర్నూలు ఆసుపత్రికి తీసుకు వచ్చేసరికి చనిపోయివున్నాడు. మృతుడు, నిందితులు జగన్నాథపురం వ్యాపారస్థులు, బంధువులు కూడానని తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

భారతదేశం రాగోరే మత గురువుల ప్రమాణ స్వీకారం

బొంబాయి, డిసెంబరు 22: మతాధికారులు సి. ఐ. ఏ. కార్యకలాపాల్లో పాల్గొని గూడచారులుగా పనిచేస్తున్నారనే వదంతివల్ల — విదేశాల నుంచి వచ్చే మతగురువులను క్షుణ్ణంగా పరీక్షించడానికి భారతదేశం ఆలోచిస్తున్నదని కాథలిక్కుల అధ్యక్షుడు శ్రీ జెర్రీ సల్దాన్హా అన్నారు.

ఈ పరీక్ష కొందరు భారతీయ అధికారులు చేస్తారని వెల్లడించారు.

విదేశాలకు సంబంధించిన ఏ రాజకీయ పార్టీతోను తమకు సంబంధంలేదని ఈ మిషనరీలు ప్రమాణస్వీకారం చెయ్యవలసి వుంటుందని కూడా ఆయన తెలియచేశారు.

విదేశీ మతగురువులు, మతాచార్యులు ఈ దేశంలో నిస్వార్థమైన సేవచేస్తున్నారు. ఈ సంస్థలకు సంబంధించినవారిని గూఢచార వృత్తికి వురికొల్పితే అది చాలా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు.

బందరు రేవు నుండి వాణిజ్యం పునరుద్ధరణ

నుదిటిపట్నం, డిసెంబరు 21: పశ్చిమ ప్రభుత్వ ప్రారంభంనుండి ముదిటిపట్నం రేవు నుండి వాణిజ్యం పునరుద్ధరించ బడుతుందని పోర్టు అధికారి శ్రీ కె. సుబ్రహ్మణ్యం సెలవిచ్చారు.

మొన్న యిక్కడ మంత్రి శ్రీ డి. ముసునూరి స్వామి అధ్యక్షతన జరిగిన రేవు పనుల సంఘం ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ, అమ ఎరువుల నౌకలకు 'బెర్థింగ్ సౌకర్యాన్ని చేసేందుకు ఎఫ్. సి. ఐ. ముందుక వచ్చిందని రు. 1.84 కోట్ల అంచనా ఖర్చుతో యీ రేవు అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

యీ రేవు అభివృద్ధి యీ ప్రదేశాలకాంతానికి రు 1.20 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన తెలియ జేశారు.

గిరిజనులకు పట్టాల పంపిణీ

వరంగల్, డిసెంబరు 22: ములుగు తాలూకా రంగాపూర్ ప్రాజెక్టులోని ఏ. బి. సి. బ్లాకుల సీటిని తమ రెండువంటకు వినియోగించుకొని, వనిన వ్యవసాయదారులు అవసరమైన వలసేందిగా జిల్లా కలెక్టర్ ఎస్. రే. నిన్న కోయలకు సలహా యిచ్చారు.

ఇదే తాలూకా తిమ్మాపురం గిరిజన గ్రామంలో గిరిజన సహకార క్షేత్ర నివిత్తమై 138 ఎకరాలకు సంబంధించిన భూమిపట్టాలను 60 మందికి గిరే పంచిపెట్టారు. గిరిజన సహకార సంస్థను ఏర్పాటు చేసుకో వలసినదిగా ఆయన కోరారు. శాసన సభ్యుడు శ్రీ సంతోష్ చక్రవర్తి, శ్రీ యం. వి. రంగారెడ్డి, శ్రీ పాపయ్య కలెక్టరుకు ధన్యవాదాలు అర్పించారు.

లెబనాన్-ఇస్రేల్ దళాల ఘర్షణ

బీరూట్, డిశంబరు 22: దక్షిణ సరిహద్దున లెబనాన్, ఇస్రేలీ దళాలు నిన్న ఒక గంటసేపు కాల్పులు జరుపుకున్నాయని యిక్కడ ఒక సైనిక ప్రతినిధి చెప్పారు. కనవడక ఇంకా పారిపోయింది.

మోటారు కారులకి తిరిగి ఆవిరియుగం మొదలౌతుందా

(ఒక ప్రత్యేక విలేకరి)

లండన్, డిసెంబరు 22: లైలాండ్ మోటార్ కంపెనీ ఇదివరలో ఇదివరలాగ పనులు కొని ఉన్నాయి. ఇంజనుకి బదులుగా ఆవిరి యంత్రాలతో నడిచే మోటారు కారుకి ఆవిరి ఇంజను నాలుగు రెట్లు కొంత నిలంగా ఉంటుంది.

ఒకనాడు మోటారుకారులు కూడా ఆవిరి యంత్రాలతో నడిచేవి. ఉదాహరణలు లేక పోలేదు. కాని మరుగు (పెట్రోలు) ఇంజనులు అభివృద్ధి కన్న ఎక్కువ వాడకంలో ఉన్నాయి. వాటి పొగ వాతావరణం కలుషితం చేస్తున్నదని ఇటీవల కరెంటు (బాటు) కారులు మీద ఆసక్తి ఎక్కువ అయింది. ఈ రకం వాహనాల మీద పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి.

ఇప్పుడు దానే లైట్‌హౌస్ అనే బ్రిటిషు ఇంజనీరు ఒక కొత్తరకం నీటి ఆవిరి (స్టీమ్) ఇంజనుని తయారు చేశారు. ఇది బ్రస్సెల్స్ (బెల్జియం) లో ఒక ప్రదర్శనలో పెట్టింది.

శ్రీ వైట్ హౌస్ కనుక్కొన్న ఇంజను కొని ఉపయోగించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. దీని ఆవిరి యంత్రానికి కొందరి నిపుణుల సమ్మతం.

దీనికి శ్రీ వైట్‌హౌస్ "జనరేటర్" అని పేరు పెట్టారు. ఇది టరయిట్ నిర్మాణం మీద నడిచేదే.

ఇందులోనుంచి పెద్దమొత్తం పొగ వెడలడంగానీ వస్తుంది. ముఖ్యమయిన భాగం. దీనిని టోరాయిడ్ అంటారు. టోరాయిడ్‌లో పిస్టనులు ఒకే వరుసలో చుట్టూ తిరుగుతూ ఉంటాయి. ఇది ఒక చక్రానికి బిగించి ఉంటాయి కనుక అది కదిలినప్పుడు చక్రం తిరుగుతుంది.

ఒక మామూలు సంజను చూపారు కారుకి సమానం 8 లంగాలా పరిమాణం కల టోరాయిడ్ చాలుతుంది.

జనరేటర్ ఇంజనులో ఎటువంటి ఇంధనాన్నయినా కాల్చవచ్చు. మిథనాల్ ఆల్కహాల్, ఇథనాల్, మిథేన్, ప్రొపేన్, హైడ్రోజన్ వంటి ఇంధనాలన్నీ పనిచేస్తాయి.

దీనికి కావలసిన వేడి సుమారు 1000 డి. ఫా. హి. మాత్రమే. వాతావరణం కలుషితం అయ్యే ప్రమాదాలు తక్కువ. ఖర్చు కూడా తక్కువగా ఉంటుంది.

ఇంతవరకు శ్రీ వైట్ హౌస్ ఇంజనుకి బ్రిటన్ నుంచి మంచి వెలలు వస్తున్నాయి. విదేశాలనుంచే వస్తున్నాయట.

మెరుగుపడిన తేక అభివృద్ధి చెందవలసిందే అని శ్రీ వైట్ హౌస్ యంత్రాన్ని పరిశీలిస్తే బాగా ఉంటుం దనిపిస్తుంది.

నగర వార్తలు

అదాయపుపన్నుశాఖ ప్రకటన

హైదరాబాదులో, జడ్‌హాల్‌లో నెహ్రూ రోడ్డుపై ఉంటుదరుపు పన్ను కమీషనరు కార్యాలయం ఈ నెలలో 23 తేదీ మొదలుకుని 31 వరకు సాయంత్రం 6—30 వరకు తెరచే వుంటాయి. పిర్యాదులు స్వీకరిస్తాయి. స్వచ్ఛందంగా అదాయాలు ప్రకటించగోరువారు ఈ సౌకర్యం ఉపయోగించుకోవచ్చు. కమీషనర్లు సలహా లిస్తూ వుంటారు.

ఈనెల 31వ తేదీ బాంకు సెలవు దినం అయినా రాష్ట్రమంతటా స్టేట్‌బ్యాంకు లాఫ్ ఇండియా శాఖా కార్యాలయాలు, ప్రధాన కార్యాలయం తెరచి వుంచబడుతాయి. ప్రకటనలు దాఖలు చేయడానికి ఈ సౌకర్యం కల్పించబడింది. దీక్షలేవన్నీ స్వీకరణకు అదే. వివరిస్తోంది.

అదాయపు పన్ను కమీషనరు తరఫున ప్రజాసంబంధాల విభాగం అధికారి ఈ వివరాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

మాజీ సైనికాధికారుల సమితి కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ మాజీ సైనిక సిబ్బంది సమితి సర్వసభ్యం సమావేశం. అడ్మిరల్ ఆర్. డి. కటారి అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: ఆర్. డి. కటారి, ప్రధాన్యులు ఉపాధ్యక్షులు: కెప్టెన్ డి. బి. పార్థసారథి, ఉపాధ్యక్షులు: లెఫ్టి. కర్నల్ సంజీవరావు, సభ్యులు: శ్రీయుతులు ఎల్. టి. విక్టర్, ఎం. ఇ. రెడ్డి, కెప్టెన్ డి. బి. సూర్యనారాయణ, పి. బి. జోసెఫ్, సత్యనారాయణ, కార్యదర్శి: లెఫ్టి. కర్నల్ జి. ఎస్. టోహార్, కోశాధికారి: ముప్పీ.

జిల్లా శాఖలు సాగించిన కృషిని అధ్యక్షులు సమీక్షించారు. సమితి ప్రధాన పోషకులుగా ఉండడానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఉప పోషకులుగా వుండడానికి మంత్రులు శ్రీ అంజయ్య అంగీకరించారని శ్రీ పార్థసారథి చెప్పారు. సంస్థలు ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కర్నల్ టోహార్, సంఘ సమర్పణ గావించారు.

డా. జి. ఎస్. ధిల్లాన్

కేంద్ర నౌకా రవాణాశాఖమంత్రి డా. జి. ఎస్. ధిల్లాన్ యీ 23న న్యూఢిల్లీ నుంచి విమానంలో హైదరాబాదుకు వస్తారు. వెంటనే విమానంలో విశాఖపట్నం వెడతారు. 24న హైదరాబాదుకు వచ్చి రోజే రాజధాని న్యూఢిల్లీ వెడతారు. నగరంలో ఆయన బిక్కట్టా లతిథిగృహంలో బస చేస్తారు.

ఐస్‌లాండులో అగ్నిపర్వతం ప్రేలి తీవ్ర భూకంపాలు

రేక్‌జావిక్, డిశంబరు 22: అగ్నిపర్వతం లైర్‌నుకుర్, ప్రేలడంతో నిన్న ఉత్తర ఐస్ లాండులో మళ్ళీ పెద్దపెట్టున భూకంపాలు సంభవించి ప్రజలు నేల మీద బోర్లా పడిపోవడం, భూమిలో పెద్ద పెద్ద పగుళ్ళు ఏర్పడడం జరిగింది.

మొన్న ఈ అగ్ని పర్వతంలో కొంతభాగం ప్రేలి పొగలు, మండుతున్న లావాద్రవాన్ని పైకి చిమ్మింది. తత్ఫలితంగా ఉత్తర ఐస్ లాండు అంతటా పొడ్డిగా భూమి కంపిస్తూ వచ్చింది.

కాని నిన్న మధ్యాహ్నం పెద్ద పెట్టున భూకంపాలు ఏర్పడ్డాయి. భూమి ఎంత తీవ్రంగా కనిపించిందంటే ప్రజలూ నిలబడటం చేత కాలేదని, కొన్నిచోట్ల నేల ఒక మీటరు లోతువరకు క్రుంగిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెల్పారు.

ఈ ప్రాంతంలో భూమి పైపొర చాలా పల్చగా ఉన్నదని, అందువల్ల సుమారు 260 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో మళ్ళీ అగ్ని పర్వతం ప్రేలడం, భూమిలో పగుళ్ళు ఏర్పడటం ఏ క్షణంలోనైనా జరుగవచ్చునని ఐస్‌లాండు భూగర్భ శాస్త్రజ్ఞుల బృందం హెచ్చరించింది.

ప్రజలను ప్రయాణాలు చేయవద్దని జిల్లా అధికారులు హెచ్చరించారు. పౌర రక్షణ సంఘాలను ఏర్పాటు చేశారు.

థాయ్‌లాండ్ నుండి అమెరికా విమానాల ఉపసంహరణ పూర్తి

బాంగ్‌కాక్, డిశంబరు 22: థాయ్‌లాండ్ నుండి అమెరికా విమానాల ఉపసంహరణ నేటికి పూర్తి అయింది.

నేడు అమెరికన్ విమాన ఇంధన ట్యాంకర్ థాయిలాండ్ నుండి బయటకు తీసుకు పోవడం జరిగింది. ఇంతవరకు అమెరికా విమానాలు యిక్కడ ఇంధనం పోసుకునేవి.

నల్గొండజిల్లా ప్రయాణికుల సౌకర్యార్థం రు 150 లక్షలు

నల్గొండ, డిసెంబరు 21: రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ అయిదవ ప్రణాళికాకాలంలో జిల్లా ప్రయాణికుల సౌకర్యార్థం ఒక్క నల్గొండ జిల్లాలోనే 1 కోటి 50 లక్షలు ఖర్చు చేస్తుందని దాని డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఎం. పి. వి. అనంత ఇటీవల ఇక్కడ అన్నారు.

రాష్ట్రం మొత్తం మీద ఇందుకు గాను రు. 14 కోట్లు ఖర్చు చేయాలని సంకల్పించిందని వివరించారు. ప్రయాణికుల విశ్రాంతిగృహాలు ముస్తుగు నవి ఈ సొమ్ముతో నిర్మించడం జరుగుతుం దన్నారు. సూర్యాపేట, మిర్యాలగూడా, హుజూర్‌నగర్, భువనగిరి, చౌటుప్పల్, నార్కెట్‌పల్లిలలో బస్సు స్టాండులతోపాటు, దుకాణాలు సముదాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.

ఆర్. టి. సి. సిబ్బంది శిక్షణ కళాశాలను విజయవాడలో నిర్వహిస్తున్నామని, ఇందుకు 6 స్థల ఎకరాల నేల కేటాయించబడిందని పేర్కొన్నారు.

..ఎస్. ఎస్.

పిల్లాంగు, డిశంబరు 22: అరుణాచల ప్రదేశ్‌లో హిత్‌జిల్లాలో ఒక చోట నిన్న ఒక అడవి ఏనుగు దొంగచాటుగా దారిని పోతున్న ఒక జీవును ఎదుర్కొన్నది. అందులో ఒక డాక్టరు తక్షణమే మృతి చెందాడు. మరి ఇద్దరు డాక్టరు, జీపు డ్రయివరు గాయపడ్డారు. జీపు ధ్వంసం అయింది. ఏనుగు యిక్కడ ఒక సైనిక ప్రతినిధి చెప్పారు. కనవడక అంటా పారిపోయింది.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

సొగ్గాడు—	జమంత్, మీరా, అప్పర, చిత్రాంజలి
ఎటురుతేని మనిషి—	వెంకటేశ్, పారదేజ
తాతిల్దారుగారి అమ్మాయి—	ప్రభాత్, రీగల్
జ్వాలాద్వీపరహస్యం—	అంజలి, స్వామి
కర్ణ—	దీపక్
రామదాసు—	అలంకార్
వాల్మీకి—	కమల్
స్వర్గం నరకం—	సంగం, రాజేశ్వర్.
ముత్యాలముగ్గు—	సుదర్శన్—70
దేవుడులాంటి మనిషి—	శాంతి, సెలెక్ట్
దేవుడే దిగివస్తే—	బాలాజీ, నోబుల్
కంచుకోట—	సాగర్
ఈ కాలం దంపతులు—	సత్య
గుణవంతుడు—	సుదర్శన్ 35
తీర్పు—	అమర్
బలిపీఠం—	శారద
తోటరాముడు—	విజయలక్ష్మి

హిందీ:

ఫకీర్—	విక్రాంతి, సంగీత్, జాన్, అల్కా
ఉల్ జన్—	స్కార్పియన్, శోభన దిల్‌షాద్, ప్రశాంత్
సన్యాసి—	రాయల్
ఆఖరీదావ్—	సన్‌రంగ్
ప్యారికి యేజా—	మినర్వా
దిల్ దియా దర్ద్ లియా—	ఆశా, అజంతా
సోలే—	రామకృష్ణ 70 ఎం.ఎం. మహాపాగ్
లవంగ్—	కల్పనా
షికార్—	జయప్రద
జిగ్రిదోస్త్—	డ్రీంలాండ్
గీత్‌గాతాచల్—	రామకృష్ణ 35 ఎం. ఎం
లాడ్లే లంగ్‌బా—	పాలస్
ఖూనీ కిస్మత్ కీ	రాహత్ మహల్
కోరాకాగజ్—	ప్రకాష్
దఫా 302 —	శత్రుఘ్నమహల్
కహానీపై కహానీ—	అశోక్
సీతా ఔర్ గీతా—	సుధా
కాలాసోనా—	జీయా
దమన్— ఎ— మదీనా—	తాజామహల్, యాకూబ్‌మహల్
దోబాజూస్ —	జగత్

ఇంగ్లీషు

హెల్ రైడర్స్—	రిబర్టీ
ది టెన్ నిక్టిప్:—	అజ
బ్రేక్ ఔట్—	నటరాజ
రైడర్ ఆన్ ది రైన్—	శ్రీనివాస్
న్యూయార్క్ కాలింగ్ మూవీ	డ్రాగన్— లైట్‌హౌస్
రోమియో అండ్ జూలియట్—	ఎవోల్
డెత్ ఆఫ్ కింగ్ —	ప్యాలస్

ఉదయంసినిమాలు

తెలుగు:

కులగౌరవం	మీరా
రాజమకుటం	అమాత్‌మహల్
పగసాధిస్తా	సాగర్
దక్షయజ్ఞం	కమల్
శ్రీకృష్ణవిజయము	జగత్
హాయంటే వెలుగు	వెంకటేశ్
మురళీకృష్ణ	దీపక్
భీష్మ	సుదర్శన్—70
మంచిరుసిని	సుదర్శన్—35
నీడలేనిఆడది	సంగం
మాయాబజార్	శాంతి
పసిడిమనసులు	ప్రభాత్
మైనగాళ్ళకు మోసగాడు	రీగల్
బంగారుగాజులు	అంజలి
ప్రేమించి చూడు	అలంకార్
చెల్లెలి కాపురం	బాలాజీ
వింతకథ	మినర్వా

హిందీ:

టీస్‌పాల్ బాద్	ఎలిబర్టీ
హవస్	స్కార్పియన్
దస్‌తిక్ నామ్ గాఫీ	అశోక్
హాస్ సకల్	సన్‌రంగ్
ప్రభాత్	శ్రీనివాస
సుహాపవన్ తీర్థయాత్ర —	దిల్‌షాద్
టో చోర్	జమంత్
లోఫర్	పారదైజ
దూంద్	విక్రాంతి
తీన్‌మూర్తి	ప్రశాంత్
హాందో డాకూ	అజంతా
గాంబ్లర్	నటరాజ
సాతీ	కల్పనా
బనియాద్	జయప్రద
సుభా—ఒ—శ్యామ్	అత

ఇంగ్లీషు

జెన్‌హార్	సెంగీత్

ట్రంకు టెలిఫోన్ సౌకర్యాల మెరుగు పరచేందుకు చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22: ట్రంక్ టెలిఫోన్లు నిర్వహించే ఆపరేటరు సంఖ్య, తప్పిన దూరప్రాంతాల మధ్య ఈ సౌకర్యం కల్పించే సందర్భాలలో అప్పుడప్పుడు ఆ సాధనాలు పని చెయ్యకపోవడానికి బాలాజీ ప్రయత్నిస్తుంది, అపాలా తాలా తాలూకు ఇంజనీర్లు, పరిశీలన జరిపారు. ఫలితంగా ట్రంక్ టెలిఫోన్ ఎక్స్‌చేంజి కేంద్రాలలో లోపాలున్నాయి ఇలా జరుగుతున్నదని తెలుసుకొన్నారు. ఈ లోపాలను సవరించడానికిగా ప్రత్యేక సాధనాలు తయారుచేసి వాటిని ఢిల్లీ, నాగపూర్ కేంద్రాలలో నెలకొల్పారు. వీటి వల్ల ప్రయోజనాలు కన్పిస్తున్నాయి.

ఇప్పుడు ఇటువంటి సాధనాలు బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ఎక్స్‌చేంజి కార్యాలయాలలో కూడా పెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇంటర్ కాల్ దేశం అంతటా విడివిడి విభాగాలలో ట్రంక్ టెలిఫోన్ సౌకర్యాలు మెరుగుపరచడానికి దీర్ఘ సాధనాలు ప్రారంభించారు.

కరీంనగర్ విశ్వబ్రాహ్మణ యువజన కాంగ్రెసు సంఘ కార్యవర్గం

కరీంనగర్, డిశంబరు 21: శ్రీ కందుకూరి బ్రహ్మయ్య అధ్యక్షతన స్థానిక విశ్వబ్రాహ్మణులు సమావేశమై కరీంనగర్ విశ్వబ్రాహ్మణ యువజన కాంగ్రెసు సంఘానికి ఈ క్రింది కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు: శ్రీ గోరాజ గంగారత్నదారి భాగవతార్, ఉపాధ్యక్షులు: శ్రీ లోపిట కృష్ణమాచారి, కార్యదర్శి: శ్రీ కందుకూరి రామాచారి, సహాయ కార్యదర్శి: శ్రీ రావుల రాఘవాచారి, కోశాధికారి: శ్రీ పోతి లోలు, కార్యవర్గ సభ్యులు: శ్రీ కందుకూరి రామాచారి, సభ్యులు: శ్రీ కందుకూరి రాజనందయ్య, శ్రీ బజ్జూరి నరసింహాచారి, శ్రీ కోటగిరి రాజశేఖరాచారి, శ్రీమతి రావుల లక్ష్మి నేని రాఘవాచారి, శ్రీ లోపిట కుమారస్వామి.

సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొని ఇదే
నున్నని మెరుపుతో కొత్తదనం
నమకూర్చి పోడ్చి



పండుగ సదుపాయం!
30 పై. తగ్గింపు
సిల్వర్ ప్రిన్స్ రెండు ప్యాక్‌లను కొన్నప్పుడు

ఈ కూపన్ విలువ 30 పైసలు. మీరు సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్ లెస్ ప్లేట్ 2 ప్యాక్‌లను కొన్నప్పుడు, మీ డీలర్ మీనుండి వాటి మామూలు ధర కన్న 30 పై. తక్కువ తీసుకొంటాడు.
వార్తాపత్రికలోని కూపన్లు మాత్రమే చెల్లును.
* ఒక ప్లేట్ యొక్క గరిష్ట ధర 24 పైసలున్నది మరియు డ్యూటీలు మినహాయించి.

డీలర్‌గారికి ఓ మాట,
దయచేసి, ఈ కూపన్‌ను అందుకొని, సిల్వర్ ప్రిన్స్ 2 ప్యాకెట్‌లను వాటి ధరలో 30 పై. తగ్గించి అమ్మండి. మా తయారుదారు పైనుండిన డీలర్ ఈ డిస్కౌంట్ కొనుగోలు దానికింద మీకయే ఇతరత్రా అవసరాలను కలిపి మీకు తగిన రీతిలో పంపిస్తాడు.
మార్కెటింగ్ మేనేజర్,
మల్టీ పోర్టా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ సదుపాయం 31-1-1976 వరకే అమలులో ఉంటుంది.
30 పై. విలువగల సిల్వర్ ప్రిన్స్ కూపన్.

Grant-7 TL

భారతదేశంలో నిర్మించబడింది
ప్రపంచమంతటికోసం. మరియు మాకోసం.



ఫిలిప్స్ ప్రిన్స్ డీలక్స్4
భారతదేశపు అత్యధికంగా
అమ్ముడుబోయే చక్కని ఎగుమతి మోడల్.
ఫిలిప్స్
ఎలెక్ట్రిక్ ఇండియా లిమిటెడ్
PHILIPS
CMPR-346 102 TE

డీలర్లు:
కరీంనగర్ రేడియో హౌస్, టవర్ రోడ్, కరీంనగర్.
మోహన్ ట్రేడర్స్, ప్రకాశం రోడ్, ఖమ్మం.
గుప్తా ట్రేడింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, నంద్యాల.
నిజామాబాద్ రేడియో హౌస్, గాంధిచౌక్, నిజామాబాద్.
రామయ్య ఎలక్ట్రికల్ స్టోర్స్, 12, జగదీష్ నికేతన్, స్టేషన్ రోడ్, నిజామాబాద్.



సంక్రాంతి.
రంగు రంగుల ముగ్గులు.
వాటిపై పూల గొబ్బిళ్ళు.
పాలుకాచే క్రొత్త బియ్యం.
నోరూరించే పరవాణ్ణం.
సంక్రాంతి సంబరం.
పిన్నలకు, పెద్దలకు.

ఈ సంక్రాంతి సంబరానికై కేలి-క్లాత్ వారి ముచ్చట గొలిపే రకరకాల బట్టలు.
చీరలు. ధోవతులు.
సూటింగులు.
షర్టింగులు.
డ్రెస్ మెటీరియల్సు.
తువ్వాళ్ళు.
జేబు రుమాళ్ళు.
ఇంకా ఎన్నెన్నో.
అన్నిటిని కేలి-షాపు*లో వెంటనే చూడండి.

*లేదా మరేదైనా పేర్నొక్కగన్న బట్టల షాపులో వెంటనే చూడండి.

Shilpi & CM 85/73 TEL

నిజయవాడ ప్రాంతములోని చక్కెర వ్యాధిగ్రస్తులకు(డయాబిటీస్)కు శుభవార్త! విజయవాడలో హకీమ్ శ్రీ ఎస్. ఎం. కాద్రి

చక్కెర వ్యాధిగ్రస్తుల కోరికపై హైదరాబాద్ వాస్తవ్యులు హకీమ్ శ్రీ ఎస్. ఎం. కాద్రి 25-12-75 నుండి కొద్దిరోజులు మాత్రమే అందుబాటులో వుంటారు. చక్కెరవ్యాధిగ్రస్తులు హకీమ్ శ్రీ ఎస్. ఎం. కాద్రి వంశపారంపర్యంగా వస్తున్న మహత్తర విధానముతోనూ అల్లా శక్తితోనూ స్వస్థత పొందండి. అన్నం, పండ్లకు నిషేధం లేదు. ఈ అవకాశమును జారవిడువకండి. హకీమ్ శ్రీ ఎస్. ఎస్. కాద్రి, హోడల్ కేఫ్, గవర్నరుపేట, విజయవాడ-2, ఫోన్: 74532. శ్రీ ఎం. ఎస్. పాషా, మేనేజరు
సంప్రదించు వేళలు: ఉ. 9 గం. నుండి మ. 1 గం. — సా. 4 గం. నుండి రాత్రి 7 గంటల వరకు. H. O: హైదరాబాద్-520023.

మార్కెట్‌లో బియ్యం, ధాన్యం పప్పు దినుసుల ధరలు తగ్గుదల

హైదరాబాదు, డిసెంబరు 22: డిసెంబరు 20 వ తేదీతో ఆఖరైన వారానికి వివిధ వస్తువుల ధరవరలపై రాష్ట్ర మార్కెటింగు శాఖ డైరెక్టరు కార్యాలయంనుండి వెలువడిన సమీక్ష :—

ధాన్యం, బియ్యం :—వరంగల్లు మార్కెట్టులో అక్కుర్లు ధాన్యం ధర క్వింటాల్‌కు ఒక రూపాయి, హంస ధాన్యం ధర రెండు రూపాయలు తగ్గింది. కివిడీ ధాన్యం ధర ఒకరూపాయి పెరిగింది. బజేపల్లి మార్కెట్టులో హంసరకం ధాన్యం ధర ఐదు రూపాయలు తగ్గింది.

బియ్యం :—హైదరాబాదు మార్కెట్టులో కివిడీ బియ్యం మొదటిరకం ధర రు. 250 నుండి రు. 235 కు, రెండో రకం ధర రు. 245 నుండి రు. 230 కు తగ్గింది. నుమూలిబియ్యం మొదటి రకంధర 230నుండి రు. 225 కు, రెండో రకంధర రు. 225 నుండి రు. 218 కి తగ్గాయి. అక్కుర్లు ధాన్యం ధరలు మాత్రం స్థిరంగా రు. 180 వద్ద నిలబడిపోయాయి.

జొన్నలు: హైదరాబాదులో తెల్లజొన్నల ధరలు క్వింటాల్‌కు రు. 10 తగ్గాయి. తెల్లజొన్నల ధర. 170 నుండి రు. 160కి తగ్గింది. పచ్చజొన్నల ధర రు 140 నుండి రు. 138 కి తగ్గింది. వరంగల్లు మార్కెట్టులో తెల్లజొన్న ధరలు క్వింటాల్ రు. 95రు వద్ద నిలబడిపోయాయి. పచ్చజొన్నల ధర క్వింటాల్ రు. 93 నుండి రు. 96 కు పెరిగింది.

సజ్జలు: హైదరాబాదు మార్కెట్టులో సజ్జల ధర రు 110 నుండి రు 90 కు తగ్గింది.

గోధుమలు:—హైదరాబాదు మార్కెట్టులో బన్సీ గోధుమల ధరలు క్వింటాల్ రు. 180 నుండి రు. 190 కి పెరిగాయి. శర్బతి గోధుమల ధర రు. 215 నుండి రు 210 కి తగ్గింది.

పప్పులు:—కందులు : హైదరాబాదు మార్కెట్టులో కందుల ధర క్వింటాల్‌కు ఎనిమిది రూపాయలు తగ్గింది. క్వింటాల్ రు. 158 నుండి రు 150 కు తగ్గింది. వరంగల్లు మార్కెట్టులో కందుల ధర రు. 155 నుండి రు. 149.11 కు తగ్గింది.

మినుములు :—మినుముల ధర రు. 170 వద్ద స్థిరంగా నిలబడి పోంది.

పెసలు:—హైదరాబాదులో పెసల ధర రు. 190 నుండి రు. 160 కు, వరంగల్లులో రు. 132 నుండి రు. 120 కు తగ్గింది.

శనగలు : హైదరాబాదులో సనగల ధర స్థిరంగా ఉండిపోయింది. వరంగల్లులో క్వింటాలు ధర రు. 210 నుండి రు. 207 కు తగ్గింది.

నూనెగింజలు:— వేరుశెనగ కాయలు – హైదరాబాదు మార్కెట్టులో వేరుశెనగ కాయల ధర క్వింటాల్ రు. 185 వద్ద స్థిరంగా ఉన్నది. వరంగల్లు మార్కెట్టులో రు. 158 నుండి రు. 174 కు, బడేపల్లిమార్కెట్టులో రు. 152 నుండి రు. 160.25 కు ధర పెరిగింది.

ఆముదపుగింజలు:—హైదరాబాదు మార్కెట్టులో ఆముదపుగింజల ధర రు. 157 నుండి రు. 160 కు పెరిగింది. వరంగల్లులో క్వింటాల్ రు. 145 నుండి రు. 152 కు, బడేపల్లిలో రు. 149 నుండి రు. 155 కు, ఖమ్మంలో రు. 156.50 నుండి రు. 155.20 కు పెరిగింది.

నువ్వులు: హైదరాబాదు మార్కెట్టులో నువ్వులధర రు. 350 నుండి రు. 390కు పెరిగింది. వరంగల్లు మార్కెట్టులో రు. 360 నుండి రు. 350 కు, భువనగిరి మార్కెట్టులో రు. 315.20 నుండి రు. 307.50 కు తగ్గింది.

సుగంధద్రవ్యాలు వగైరా: ఎండుమిరప: హైదరాబాదులో ఎండుమిరపకాయల ధర క్వింటాలు రు. 1160 నుండి రు1200కు పెరిగింది. వరంగల్లు మార్కెట్టులో ధర రు. 1550 నుండి రు, 1500 కు తగ్గింది. నిజామాబాదులో రు. 775 నుండి రు. 1024 కు పెరిగింది.

పసుపు: హైదరాబాదులో పసుపు కొమ్ముల ధర రు. 290నుండి రు. 255కు తగ్గింది. గుండురకం ధర రు. 306 వద్ద నిలబడింది. నిజామాబాదులో పొడుగు పసుపు కొమ్ముల ధర క్వింటాల్ రు. 230 నుండి రు. 224 కు తగ్గింది. గుండుకొమ్ముల ధర రు. 210 నుండి రు. 170 కు తగ్గింది.

ఉల్లిగడ్డలు : – హైదరాబాదులో ఉల్లిగడ్డల ధర క్వింటాల్ రు. 220 వద్ద నిలబడింది. నిజామాబాదులో రు. 163.25 నుండి రు. 174 కు పెరిగింది.

ధనియాలు : – హైదరాబాదులో ధనియాల ధర క్వింటాల్ రు. 465 నుండి రు. 480 కి పెరిగింది.

చింతపండు :— హైదరాబాదు మార్కెట్టులో చింతపండు ధర క్వింటాల్ రు. 200 వద్ద నిలబడిపోయింది.

ఇతర వ్యవసాయోత్పత్తులు: – బెల్లం ! హైదరాబాదు మార్కెట్టులో తాండూర్ గూడెం రకానికి చెందిన బెల్లం ధర రు. 185 నుండి రు. 175 కు. మెదకు బెల్లం ధర రు. 178 నుండి రు. 160 కు, నిజామాబాదు రకం ధర రు. 165 నుండి రు. 155 కు తగ్గింది. నిజామాబాదులో మొదటిరకం బెల్లం ధర రు. 140 నుండి రు. 149 కు పెరిగింది. రెండో రకం ధర కూడా పెరిగింది. మూడోరకం ధర రు. 130.75 నుండి రు.129.25కు తగ్గింది.

తమల పాకులు: హైదరాబాదు మార్కెట్టులో ఉద్రంపాడు రకం రెండువేల ఆకుల బుట్ట ధర రు. 8 నుండి రు. 14 కు పెరిగింది. చెన్నూరు రకం మూడువేల ఆకుల బుట్ట రధ రు. 10 నుండి రు. 17 కు పెరిగింది.

వండ్లు:—హైదరాబాదులోని జాంబాగ్ వండ్ల మార్కెట్టులో వచ్చబనానాల గెల ధర రు. 12 వద్ద నిలబడిపోయింది. మొసాంబీ ధర వంద రు. 22 వద్ద, సపోటా ధర వంద రు. 12 వద్ద నిలబడిపోయాయి. యాపిల్ మహారాజా రకం ధర వంద రు. 65 నుండి రు 70 కు పెరిగింది. రాయల్ సిమ్లా వంద రు. 40 నుండి రు. 30 కు తగ్గింది.

నూనెలు: –హైదరాబాదు మార్కెట్టులో వేరుశెనగ నూనె ధర క్వింటాల్ రు. 540 నుండి రు. 580 కు పెరిగింది. ఆముదం నూనె ధర రు. 355 నుండి రు. 362.50 కు పెరిగింది. నువ్వుల నూనె ధర రు. 800 నుండి రు. 760 కు తగ్గింది.

విశాఖలో పాలఘాట్ మణికి ఘన సన్మానం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్నం, డిసంబరు 21 : ప్రఖ్యాత మృదంగవిద్వాన్ సంగీతకళానిధి, పద్మభూషణ్ శ్రీ పాలఘాట్ టి. ఎస్. మణిఅయ్యర్‌కి స్థానిక భారతీగాన సభవారు ఒక ప్రత్యేక సమావేశంలో ఘనంగా సన్మానించారు.

రు. 1116 విలువగల బంగారు పతకాన్ని సన్మానపత్రం, కాశ్మీరు శాలువ బహూకరించారు. శ్రీ మణిఅయ్యర్ ఇటీవలనే అమెరికాలో మృదంగ కార్యక్రమాలను ఇచ్చి భారతదేశం తిరిగి వచ్చారు.

ఈ సన్మానసభకి అధ్యక్షత వహించిన శ్రీ నృప డిస్ట్రిక్టు గవర్నర్ శ్రీ డి. వి. సుబ్బారావు ప్రసంగిస్తూ, చరిత్ర ప్రసిద్ధులకి జన్మస్థానం అయిన కేరళలో శ్రీ మణిఅయ్యర్ జన్మించారని తెలియచేస్తూ, ఆది శంకరుల, స్వాతి తిరునాల్ జన్మించిన దేశం అని పరశురాముడు కూడా కేరళలోనే జన్మించినట్లు పురాణాలు తెలియచేస్తున్నాయని అన్నారు.

శ్రీ మణిఅయ్యర్ ఒక సంస్థ పంటివారనిగా వారిని సన్మానం చేయడం సరస్వతీదేవిని సన్మానంచేయడంగా భావించాలని అన్నారు.

భారతీగానసభ కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. పరమేశ్వరన్ సన్మానపత్రం సమర్పిస్తూ, మృదంగం "వక్కావాద్యం" అయినా దాన్ని శ్రీ మణి అయ్యర్ "వక్కావాద్యం"గా రూపొందించారని అన్నారు. లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ మ్యూజిక్ ఫెస్టివల్‌లోను, ఎడింబరో మ్యూజిక్ ఫెస్టివల్‌లోను, అమెరికాలోను కచేరీలు చేసి, పుర సంగీత సాంప్రదాయాలను విదేశీయులకి పరిచయం చేసినందుకు శ్రీ పాలఘాట్ మణిఅయ్యర్‌ను కొనియాడారు. "ప్రపంచ ప్రఖ్యాత వయలిన్ విద్వాంసుడు యెహూదీమెనుహిన్ మిమ్మల్ని "ఎలక్ట్రానిక్ కంప్యూటర్" అని వర్ణించడం ఎంతయినా సమంజసంగా వుంది" అన్నారు. సమావేశ ప్రారంభంలో భారతీగానసభ అధ్యక్షుడు శ్రీ గరిమెళ్ల శ్రీరామమూర్తి స్వాగత వచనాలు పలికారు.

తనకి జరిగిన సన్మానానికి కృతజ్ఞతతెలియచేస్తూ శ్రీ మణిఅయ్యర్ ఉదిరరీతిని తమిళంలో ప్రసంగించారు.

ఆకాశవాణి

మంగళవారం డిసెంబర్ 23

హైదరాబాద్—ఎ

ఉ. 6.00 వందేమాతరం 6.45 పాలంపనులు 6.55 చైతన్యరథం 7.15 జానపద గేయాలు 7.30 చిత్రసీమ, 8.25 వచ్చలోరణం 8.30 కర్ణాటక సంగీతం

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 వీణ 12.20 హిందీ పాఠం 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రసీమ 1.20 పాడి=పంట 1.30 వనితా వాణి 2.10 ఉన్నత పాఠశాలలకు

సా. 5.30 ఈ పాట నేర్చుకుందాం 6.30 కంటిజబ్బుల జాగ్రత్తలు 6.55 మాటా=మంతి 7.15 కొళ్ళలో కొక్కిరి యాసిస్ వ్యాధి 7.45 ఈ నాటి విషయం 8.00 జన్మహక్కు=నాటిక 8.30 భారత భారతి 8.45 గీతమాలిక 9.30 సంగీతోత్సవం 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ. 6.00 వందేమాతరం 6.05 యస్. సి. ఎస్. తాతాచార్యుల కృతులు 6.45 పాలం పనులు 6.55 ప్రబోధం 7.15 జానపద గేయాలు 7.30 లలిత సంగీతం 7.45 చిత్రతరంగిణి 8.20 ప్రాంతీయ వార్తలు

మ. 11.45 ఉన్నత పాఠశాలకు 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రతరంగిణి 1.30 వనితావాణి 2.10 ఉన్నత పాఠశాలలకు

సా. 5.30 సంగీత శిక్షణ 5.45 హిందీ పాఠం 6.15 స్థానిక ప్రకటనలు 6.20 కబుర్లు 6.30 యువవాణి 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.55 చెళుకులు 8.00 నాటిక 9.45 సంగీతోత్సవం 11.00 ప్రసార సమాప్తి.

విశాఖపట్నం

ఉ. 6.00 వందేమాతరం 6.05 భక్తిరంజని 7.30 ఎస్. ఎస్. సుబ్బలక్ష్మి గానం 7.45 ఆలాపన

మ. 12.05 మధ్యమంజరి 12.40 కార్మికుల కార్యక్రమం 1.20 మధురిమ

సా. 6.15 స్థానిక ప్రకటనలు 6.55 ఉన్నత పాఠశాలలకు 9.30 సంగీతోత్సవం.

మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్‌లో గ్రంథాలయ భవనానికి లంబాడీల గవర్నరు శ్రీ ఎస్. ఓబుల్‌రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. సభకు మంత్రి డా. సిహెచ్. దేవానందరావు అధ్యక్షత వహించారు.

పాల్వంచ, కొత్తగూడెం మధ్య విరివిగా పరిశ్రమల స్థాపన

ముఖ్యమంత్రి వెల్లడి: మెతక ఇనుము కర్మాగారానికి ప్రారంభోత్సవం

ఖమ్మం, డిసెంబరు 22: పాల్వంచలో రు. 7 కోట్లతో నిర్మించే స్పాంజ్ ఇనుము కర్మాగారానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపనచేశారు.

ఐక్యరాజ్యసమితి పారిశ్రామిక పారిశ్రామిక అభివృద్ధిసంస్థ సహకారంతో ఈ కర్మాగారాన్ని నిర్మిస్తున్నారు. భారతదేశంలో ఇలాంటి కర్మాగారం నిర్మించడం ఇదే ప్రప్రథమం.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు: రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇందుకోసం రు. 12 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పాల్వంచ్, కొత్తగూడెం ప్రాంతాలను పూర్తిగా పరిశ్రమలతో నింపివెయ్యాలని ప్రభుత్వ సంకల్పం. కొత్తగూడెం జల విద్యుత్ కేంద్రం వచ్చే సంవత్సరం నుండి 220 మెగావాట విద్యుత్ ఉత్పత్తి అవుతుంది, రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి పొందడానికి ఈ విద్యుదుత్పత్తి ఎంతయినా సహకరిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మానేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ప్రాజెక్టు రిపోర్టు చదివారు. శ్రీయుతులు రోజర్స్, పార్థసారథి, ఎస్. ఆర్. రామమూర్తి ప్రసంగించారు. ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ వెంగళ వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

కొరటాలలో ముదిరాజ మహాసభ

హైదరాబాదు, డిసంబరు 22: కరీంనగర్‌జిల్లా కొరటాల ముదిరాజ భవనంలో ఏర్పాటుచేసిన తాలూకా ముదిరాజ మహాసభకు శాసనసభ్యుడు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ అధ్యక్షతవహించారు.

ఈమహాసభలో 48 గ్రామాలనుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ క్రింది కార్యవర్గం ఎన్నికయింది. అధ్యక్షుడు శ్రీ పి. రాజనరసయ్య ముదిరాజు, ఉపాధ్యక్షుడు శ్రీ వై. నరసయ్య ముదిరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎస్. గంగారాం ముదిరాజు, సహాయ కార్యదర్శులు శ్రీ బి. అచ్చయ్యముదిరాజు, జి. పి. నరసయ్య ముదిరాజు, కోశాధికారి శ్రీ డి. సామయ్య ముదిరాజు, శ్రీయుతులు ఎస్. లక్ష్మీనారాయణ, కె. నారాయణరావు, జె. పురుషోత్తం, జి. మల్లయ్య, కె. సూర్యప్రకాష్, బి. ఎమ్. వర్మ ప్రసంగించారు.

తరంగ కళాప్రపూర్ణ ర్యాలి పిచ్చయ్యశాస్త్రి నిర్యాణం

విజయవాడ, డిసెంబరు 21 : శ్రీ ర్యాలి పిచ్చయ్యశాస్త్రిగారు తమ 64 వ ఏట మొన్న శుక్రవారం ఉదయం కృష్ణాజిల్లా పౌటపల్లి గ్రామంలో స్వర్గస్థులయ్యారు. శ్రీ శాస్త్రిగారు గత 60 ఏండ్లుగా తెలుగుదేశంలో తరంగగానాలుచేస్తూ ప్రఖ్యాతి గడించారు. తరంగాలను సంకీర్తన పద్ధతిలో కాక తాళబేధములతో సంగీత కచేరీపద్ధతి గానముచేసే పద్ధతిని ప్రవేశపెట్టింది వీరే. ఆకాశవాణి విజయవాడలోను, ఆకాశవాణి జాతీయ కార్యక్రమాలలోను, రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ సమక్షంలోను తరంగాలను విలక్షణంగా గానంచేసారు. ఇటీవల మాభాదులను సంగీతబద్ధంగా స్వరపరచి ముద్రింప ప్రయత్నంలో ఉండగా పరిణామ సంభవించింది. మూలాదుల స్వరకళను అర్థాన్వంగా ఉన్నదని సంగీతజ్ఞుల భావన. ప్రసిద్ధ సినీ సంగీత దర్శకుడు శ్రీమంటపాల తండ్రి శ్రీ సూర్యనారాయణ వీరికి మేనమామ. వారిదగ్గర సంగీత విద్యాభ్యాసం చేశారు. శ్రీ సూర్యనారాయణగారి కుమార్తె శ్రీమతి జయమ్మను వివాహ మాడారు. వీరికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కర్నాటక మంత్రివర్గ పునర్నిర్మాణం: ముఖ్యమంత్రి మౌనం

బెంగుళూరు, డిసంబరు 21 : తమ మంత్రివర్గ పునర్నిర్మాణానికి సంబంధించిన ప్రశ్నలకు జవాబివ్వడానికి కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅరసు నిరాకరించారు.

మంత్రివర్గ పునర్నిర్మాణాన్ని గురించి స్పష్టమయిన సమాధానం ఇవ్వవలసిందని పత్రికలవారు కోరగా, "అవును, కాదు అని సమాధానం ఇవ్వదలచుకోలేదు" అని శ్రీ అర్సు చెప్పారు. కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణాన్ని గురించి అంత పెద్ద వుదారు ఉన్నప్పుడు, ఇక్కడ కూడా అది కొంత ఉండక తప్పదని అన్నారు.

ఢిల్లీనుంచి తిరిగివచ్చిన వెంటనే ముఖ్యమంత్రి పత్రికలవారితో మాట్లాడారు.

కేరళలో చెరకు ధర : టన్నుకు రు. 130

తిరువెంద్రం, డిసంబరు 21 : కేరళ ప్రభుత్వం చెరకు ధర టన్నుకు రు. 130 లుగా నిర్ణయించింది. 1976 అక్టోబరు 1 నుంచి ప్రారంభమయ్యే సీజనులో ఈ రేటును మూడు చక్కెర ఫ్యాక్టరీలు చెల్లించాలని ప్రకటించింది. ఈ రేటుతోడు ఫ్యాక్టరీనుంచి 40 కి.మీలకు మించిన దూరాలనుంచి చెరుకు రవాణాకు లారీల సబ్సిడీ సహేతుకంగా ఇవ్వాలని కూడా నిర్ణయించింది. 1976–75 లో నిర్ణయించినరేటుకు రు.10 లు చెల్లింపునోచారుకూడా

చిత్తూరులో పోలీసు కుటుంబాలకు నూరు కుట్టుమిషన్‌లు సంపరా

చిత్తూరు, డిసంబరు 21 : చిత్తూరు జిల్లాలోని పోలీసుల కుటుంబాలకు కుట్టు మిషనులను రాయలసీమ అభివృద్ధి బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. బి. నరసప్ప నిన్న ఉదయం 11–30 గంటలకు ఇక్కడ పోలీస్ క్లబ్‌లో పంచిపెట్టారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా సూపరింటెండెంట్ మాట్లాడుతూ, పోలీసు కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి యూనియను బ్యాంకు సహాయంతో ఋణ ప్రాతిపదికపై కుట్టు మిషనులు సంపిణీ చేయబడుతున్నాయని, నెలకు 15 రూపాయలు పంతున తిరిగి వసూలు చేయడం జరుగుతుందని వివరించారు.

మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ వి.కే. పి. వెంగట్రాయనాయుడు మాట్లాడుతూ, పోలీసు కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలి పథకం వారికి ఎంతో సహాయకారియగునని అన్నారు. పోలీసుల నిత్యకృత్యాలతో ప్రజలకు సేవ చేస్తున్నారని అయన పొగిడారు.

యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీ మూర్తి బ్యాంకు లక్ష్యాలను వివరించారు.

శ్రీ కె. బి. నరసప్ప మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పోలీసుల సేవలను గుర్తించి వారి జీతాలను పెంచారని, అంతేగాక పోలీసు గృహ నిర్మాణ కార్పొరేషన్‌ను కూడా ప్రారంభించారని అన్నారు.

శ్రీ రాగల వందనసమర్పణ చేస్తూ, కుట్టు యంత్రాలను సరఫరా చేసిన సంస్థ యజమాని అయిన శ్రీ శ్రీనివాసన్‌ను పోలీసు సంక్షేమ కేంద్రానికి ఉచితంగా ఒక కుట్టు మిషన్ యిచ్చినందుకు అభినందించారు.

మొగిలిలో పశువుల ఆసుపత్రికి శ్రీ నరసప్ప నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఆసుపత్రి భవనాన్ని శ్రీ వి. మొగిలిరెడ్డి విరాళంగా యిచ్చారు. శ్రీయుతులు వెంగట్రాయనాయుడు, సుబ్బరాయప్ప, డాక్టర్ రెడ్డి అప్పారెడ్డి, తుంపీరామకృష్ణారెడ్డి ప్రభృతులు హాజరయ్యారు. (స్వ.వి.)

రైతులకు, గ్రామీణ బలహీన వర్గాలకు హెచ్చు పరపతి

బ్యాంకింగ్ పరిశ్రమకు శ్రీ భాట్టం విజ్ఞప్తి

విజయవాడ, డిసంబరు 21 : వ్యవసాయదారుల, గ్రామీణ చేతి వృత్తులవారు పరపతి అవసరాలు పూర్తిగా తీర్చేందుకు, బ్యాంకులు ఇక నుంచి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడు సూచించారు.

ఇక్కడ ఆంధ్ర బ్యాంకి ఆఫీసర్ సిబ్బంది సంఘం బంగారు వార్షిక మహోత్సవ సభ శ్రీ శ్రీరామమూర్తి ప్రారంభోపన్యాసం, 6 సంవత్సరాల క్రిందట 14 బ్యాంకులను జాతీయం చేయటం జరిగినప్పటికీ, యీ విషయంలో సాధించింది చాలా స్వల్పమనీ, బ్యాంకులు తాకిచ్చే మొత్తం పరపతిలో విస్తృతంగా కొంత శాతం కేవలం గ్రామాలలోని రైతులకూ, ముఖ్యంగా బలహీన వర్గాలవారికి కేటాయించాలని, బ్యాంకింగ్ పరిశ్రమకు విజ్ఞప్తి చేశారు.

కుటీర పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అంతా అందించవలసిందని కూడా శ్రీ మూర్తి విజ్ఞప్తి చేశారు. బడుగువర్గాల ప్రజల స్థితిగతులు మెరుగుపడేటందుకు, రాష్ట్రప్రభుత్వం, ప్రపంచబ్యాంకు వారి ఆర్థిక సహాయ సంస్థకుగానను కేటాయించి ఉంచిన రు. 2 కోట్లలో పెట్టు, ఇంతకు అయిదు రెట్లు బ్యాంకులు అందజేయగలవని తాము భావించామని అన్నారు. అయితే ఇంతమటుకు, తాము అనుకున్నది, ఆశించినది, అడియాస అయిందని ఆయన విచారం వ్యక్తం చేశారు.

ఆంధ్ర బ్యాంకు, కడచిన ఏడాది కాలంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని తమ అధ్యక్ష ప్రసంగంలో ఆంధ్ర బ్యాంకి చైర్మెన్ శ్రీ కె.కె.నారాయణ్ పేర్కొన్నారు. ఆంధ్ర బ్యాంకు బ్రాంచీలు 400 సంఖ్యకు చేరుకున్నవని, ఇది సంస్థ చరిత్రలో పేర్కొన దగ్గ ఘట్టమనీ అన్నారు.

20 సూత్రాల కార్యక్రమం క్రింద బ్యాంకులు నిర్వహించే పాత్రలో కొత్తతనం ఒకటి వచ్చిందనీ, సంపన్నుల కోసం, పైఅంతస్తువారి కోసం బ్యాంకులు అనే పాత సిద్ధాంతం మారిందనీ, సామాన్య ప్రజానీకానికి సేవ చేసేందుకు, గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకు సేవలు అందించడానికి ఇప్పుడు ప్రాధాన్యం హెచ్చిందనీ ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పిలువనన్ని పిక్కుమన బ్రాంచీలు నెలకొల్పే విషయం, పరపతి సౌకర్యాల కల్పనకు అనుసరించే విధి విధానాలను సూక్ష్మీకరించే విషయం ఆలోచన చేయబడుతున్నదనీ, అన్నారు. ఖాతాదారుకు పూర్తిగామర్యాద, మన్నన చూపించవలసిందిగా ఆఫీసర్లకు, సిబ్బందికి ఆయన విజ్ఞప్తి చేశారు.

కోళ్ల ఎఱువు అమ్మకం

పంబరములందుంచబడిన కోళ్ల ఎరువు 5 దింతలు యితర ఎరువుల కంటే బలమైనది. సంప్రదించండి. పోస్ట్ 53920 ఎగ్ ఫార్మ్. దోబిఘాట్ వద్ద, సైదాబాద్. హైదరాబాద్, ఎ. పి.

కావలెను

10th పాసయిన తప్పినవిద్యార్థులు రేడియో మానస్యాక్చరింగ్ ఫర్మ్‌లో, షాపులో పనిచేయు రేడియో ట్రయినింగ్ పొందుటకు కావలెను. ప్రాస్పెక్టసుకు రు. 1 ఎం. ఒ. చేయండి. Principal, L.R.E.College(Govt. Regd) Arundel pet, 1st Line, (Donkaroad) Guntur.2.

జ్యోతిషము

శ్రీ బాలాంజనేయ ప్రశ్న

12 నెలల జాతకము రు. 3. ప్రశ్నలు 3, రు. 3వి. పి. పి. దార్జి ఆదనము. పూర్తి పేరు, మనవారు వయస్సు జాబు జాబిన తేది క్షేమము తెలిపిన చాలును. గ్రహములకు శాంతి చేయబడును. పోస్ట్ నెం: 21406, డా. ఎం. లక్ష్మణరావు, హనుమాన్ జోతిషాలయము, వల్లూరివారితోట, గుంటూరు—2.

అజీర్ణం వల్ల మీరు బయపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని – తిరిగి తినడం ప్రారంభించండి

సి.జె హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు 600 002, కలకత్తా 700 001

SAA/CHI/1191

వైద్య నిపుణుల రాక!

చర్మవ్యాధులు. ఆస్మా, వళ్ళు బలహీనత నిపుణులు మా ప్రధాన సిద్ధ వైద్యులు ఆర్.వి. రాజన్‌గారు (ఆర్. ఎం. పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతి నెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చలు, మేహ మచ్చలు, నవామిపాం, ఆస్మా, దగ్గు, రొమ్ముపడిశం, నరముల బలహీనత, ధాతుబలహీనత. జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదించుటకు ఫీజు : రు. 5/—

స్వయముగా కలుసుకోలేనివారు వి.పి.పి. ద్వారా తెప్పించుకొనవచ్చు.

సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి 12, & సా. 2 నుండి 4 వరకు.

ప్రతి నెల 23	విజయవాడ	మాడర్న్ కేఫ్, సామరంగం చౌక్.
24	గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు.
25	నెల్లూరు	శ్రీ కోమలా లాడ్జి, జె. జి. వీధి.
26	తిరుపతి	హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ వద్ద.
27	మద్రాసు	హోటల్ ఉడ్‌లాండ్స్, రాయపేట.

KARTHIKEYA VAIDYASALAI
PALANI - 624 601. Tamilnadu.

ఆనాడే సాధిస్తే పైచదువాన్ని కుంటుపడిన విప్లవకవిగా

వేములవాడ భీమకవి

చూడండి!

వాడుకుట్టిన చెప్పులు పరికోన్నాయగాని, వాడు పరికోడు.
వాడు పరడించిన గెంజలం తింటే వస్తులదుగాని, వాడు అంటరాదాయె
ఇదేమనుమతం, తమ్మవాణి ఎంతదుర్గతి పట్టిందిరాబాబూ

మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!

డైఫోలటాన్ 'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది.

- జీవసంబంధమై, పాదరస రహితమై 'సతతము' నిల్వ ఉండే చర్య గల్గినది.
- విస్తృత-చర్య గల్గినది— 100కి పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను అదుపులో పెడుతుంది!
- దిగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది.
- విత్తనాలపై వేయవచ్చును. ఎకరానికి అయ్యే ఖర్చు తగ్గిస్తుంది.

వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయండి
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు 600 001.



RALLIS TATA FISON PESTICIDES

DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company, San Francisco, California, U.S.A., for a sulphenimide fungicide.

TOBM-3132 R TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna, Phones 36992, 35867.